
# నిజం చెప్తుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | మంగళవారం | 25-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:304 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## జీతాల కోసం అప్పులు..

ఒకప్పుడు నల్ల బంగారంతో లాభాల బాటలో పయనించిన సింగరేణి సంస్థ, నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. సంస్థలో పనిచేస్తున్న 40,716 మంది ఉద్యోగులకు నెలనెలా జీతాలు చెల్లించడానికి బ్యాంకు నుంచి ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ) పద్ధతిలో అప్పులు చేయాల్సిన దుస్థితి కూడా ఏర్పడింది.



బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి

## బాంబు బెదిరింపు

- గల్ఫ్ ఎయిర్ విమానాన్ని ముంబైకి మళ్లించిన అధికారులు
- ఈ-మెయిల్ ద్వారా ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన బెదిరింపు సందేశం

హైదరాబాద్,నవంబర్24,(నిజం చెప్తుతాం) బహ్రెయిన్-హైదరాబాద్ విమానానికి బాంబు బెదిరింపు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో తీవ్ర కలకలం రేగింది. బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న గల్ఫ్ ఎయిర్ విమానాన్ని అధికారులు ముందుజాగ్రత్త చర్యగా ముంబైకి మళ్లించారు. ఈ ఘటన ఆదివారం చోటుచేసుకుంది.జీఎఫ్274 విమానంలో 154 మంది ప్రయాణికులు ఉన్నారు.విమానాశ్రయ వర్గాల సమాచారం ప్రకారం, ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్ ఐడీకి ఒక ఈ-మెయిల్ వచ్చింది.




ఎస్బీఐ పేరుతో వాట్సాప్‌లో

## కొత్త మోసం

- ఎస్బీఐ పేరుతో వాట్సాప్‌లో కొత్త తరహా సైబర్ మోసం
- ఆధార్ అప్‌డేట్ చేయాలంటూ ఏపీకే ఫైల్స్‌తో సందేశాలు
- లింక్ క్లిక్ చేయగానే హ్యాక్ అవుతున్న ఫోన్లు, ఖాళీ అవుతున్న ఖాతాలు

న్యూఢీల్లీ,నవంబర్24,(నిజం చెప్తుతాం) తెలంగాణలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) పేరుతో ఆదివారం ఒక్కరోజే లక్షలాది మంది వాట్సాప్‌లకు నకిలీ సందేశాలు పంపి భారీ మొత్తంలో డబ్బు కొల్లగొట్టారు. బ్యాంకులకు సెలవు దినాన్ని అదునుగా మార్చుకుని ఈ భారీ మోసానికి పాల్పడ్డారు.



బీహార్ రాజకీయాల్లో కొత్త

## సమీకరణాలు

- నితీశ్ కుమార్ ప్రభుత్వానికి మద్దతిచ్చేందుకు సిద్ధమన్న అసదుద్దీన్ ఒవైసీ
- సీమాంచల్ ప్రాంతానికి న్యాయం చేయాలన్నదే మా షరతు అని వెల్లడి

హైదరాబాద్,నవంబర్24,(నిజం చెప్తుతాం) ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. అయితే, ఇందుకు ఒక స్పష్టమైన షరతు విధించారు. ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురవుతున్న సీమాంచల్ ప్రాంతానికి న్యాయం చేస్తేనే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.



# టెక్నాలజీ వినియోగం మానవ కేంద్రంగా ఉండాలి

### ఉగ్రవాద నిరోధంపై ఇటలీతో కీలక ఒప్పందానికి ఆమోదం

- జోహన్నెస్‌బర్గ్ జీ20 సదస్సులో పాల్గొన్న ప్రధాని మోదీ
- దక్షిణాఫ్రికా, కెనడా, ఇటలీ, జపాన్ దేశాధినేతలతో సమావేశం
- 2026లో భారత్‌లో 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' నిర్వహిస్తామని ప్రకటన
- టెక్నాలజీ వినియోగం మానవ కేంద్రంగా ఉండాలని పిలుపు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్‌బర్గ్‌లో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సదస్సులో కీలక ప్రసంగం చేయడంతో పాటు, పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు జరిపారు.

నవంబర్24,(నిజం చెప్తుతాం) దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా, కెనడా ప్రధాని మార్క్ కార్నీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జపాన్ ప్రధాని సనే టకాయిచిలతో సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు.జీ20 సదస్సులో "అందరికీ న్యాయమైన ఒకే భవిష్యత్తు" అనే అంశంపై ప్రధాని మోదీ ప్రసంగించారు. టెక్నాలజీ వినియోగం ఆర్థిక కేంద్రంగా కాకుండా మానవ కేంద్రంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కీలక ప్రకటన చేశారు. 2026 ఫిబ్రవరిలో "సర్వజనం హితాయ, సర్వజనం సుఖాయ" అనే నినాదంతో భారత్ 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'కు ఆతిథ్యం ఇవ్వనుందని, ఈ సదస్సులో పాల్గొనాలని %+%20 దేశాలను ఆహ్వానించారు. కృత్రిమ మేధ (%ూ×%) విషయంలో పారదర్శకత, మానవ పర్యవేక్షణ, దుర్వినియోగాన్ని అరికట్టడం వంటి సూత్రాలతో ప్రపంచ ఒప్పందం అవసరమని నొక్కి చెప్పారు.సదస్సు నిర్వాహక దేశమైన దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసాతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.వాణిజ్యం, పెట్టుబడులు, కృత్రిమ మేధ, కీలక ఖనిజాలు వంటి రంగాల్లో సహకారంపై చర్చించారు. భారత్‌కు చీతాలను తరలించినందుకు రమఫోసాకు కృతజ్ఞతలు తెలిపారు.

జీహెచ్ఎంసీ కార్పొరేటర్లపై

# కేటీఆర్ ప్రశంసలు

### జీహెచ్ఎంసీ ఎన్నికలపై దిశానిర్దేశం



- ఉప ఎన్నిక సమయంలో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని కితాబు
- పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో పదవులు వస్తాయని భరోసా
- కౌన్సిల్ సమావేశంలో భూముల అమ్మకంపై నిలదీయాలని సూచన


జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో కార్పొరేటర్లు పోరాడిన తీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు.

హైదరాబాద్,నవంబర్24,(నిజం చెప్తుతాం) తెలంగాణ భవన్‌లో జీహెచ్ఎంసీ పరిధిలోని శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పొరేటర్లతో ఆయన సమావేశమయ్యారు. బల్దియా సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ వెంట ఉన్న ప్రతి కార్పొరేటర్‌కు భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని అన్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల పాటు ఎలాంటి అవినీతికి తావులేకుండా పనిచేశారని, కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతంగా సేవలందించారని ప్రశంసించారు. ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత కూడా ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతున్నారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కార్పొరేటర్లు అద్భుతంగా పోరాడారని అభినందించారు.పరిశ్రమలకు కేటాయించిన వాటితో పాటు హైదరాబాద్‌లో భూముల అమ్మకంపై జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో నిలదీయాలని కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేశారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రభుత్వం వైఫల్యంపై నిలదీయాలని సూచించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పార్టీ అందరినీ గెలిపించుకుంటుందని వారికి కేటీఆర్ భరోసా ఇచ్చారు.

బాలీవుడ్ నటుడు

## ధర్మేంద్ర కన్నుమూత

### కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ధర్మేంద్ర



బాలీవుడ్ ప్రముఖ నటుడు ధర్మేంద్ర (89) కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆయన ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు.

రెండు ప్రైవేట్ బస్సులు ఢీ..

## ఆరుగురు మృతి

- మృతుల్లో చిన్నారులు, మహిళలు..
- క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు..
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం..




చెన్నై: తమిళనాడులోని తెన్కాసి జిల్లాలో సోమవారం రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందగా, 32 మంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధురై నుండి సెంకోట్టై వెళ్తున్న ఒక ప్రైవేట్ బస్సు, తెన్కాసి నుండి కోవిల్పట్టి వైపు వెళ్తున్న మరొక బస్సు ఢీకొన్నాయి.

హైదరాబాద్‌లో డ్రగ్స్ ముఠాలపై

## ఎస్ఓటీ ఉక్కుపాదం

- హైదరాబాద్‌లో డ్రగ్స్ విక్రయాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్
- ఒకేసారి 8 మంది డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేసిన మాదాపూర్ ఎస్ఓటీ
- న్యూ ఇయర్ వేడుకలే లక్ష్యంగా బెంగళూరు నుంచి డ్రగ్స్ సరఫరా



హైదరాబాద్,నవంబర్24,(నిజం చెప్తుతాం) హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకలను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయించేందుకు యత్నిస్తున్న ముఠాలపై మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు దాడులు చేశారు. ఒకేసారి మూడు పోలీస్‌స్టేషన్ల పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, 8 మంది డ్రగ్స్ పెడ్లర్లను అదుపులోకి తీసుకున్నారు.

ఇండియాపై ఆఫ్ఘనిస్థాన్

## మరోసారి ప్రేమ

### భారత కంపెనీలకు బంపర్ ఆఫర్

- పెట్టుబడుల కోసం ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటన
- దేశ ఆర్థిక వృద్ధికి సహకరించాలని ఇండియాకు విజ్ఞప్తి



నవంబర్24,(నిజం చెప్తుతాం) భారత్‌తో తమకున్న దశాబ్దాల మైత్రీబంధాన్ని పురస్కరించుకుని ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. తమ దేశంలో పెట్టుబడులు పెట్టే భారతీయ కంపెనీలకు ఉచితంగా భూములు కేటాయిస్తామని ప్రకటించింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టేందుకు భారత పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరింది.

# మావోయిస్టుల బహిరంగ లేఖ

### ప్రభుత్వానికి కీలక విజ్ఞప్తి

- ఆయుధాలు వదిలేయడానికి ఫిబ్రవరి వరకు సమయం కోరిన మావోయిస్టులు
- భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్లు ఆపేయాలని డిమాండ్
- ఛత్తీస్ గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులను ఉద్దేశించి లేఖ

న్యూఢీల్లీ,నవంబర్24,(నిజం చెప్తుతాం) మావోయిస్టులపై సీరియస్ గా దృష్టి పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపట్టిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చిలోగా మావోయిస్టులను ఏరివేయాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. ఇందులో భాగంగా భద్రతా బలగాలతో కూంబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తూ మావోయిస్టులకు లొంగిపోవాలని సూచించింది. ఇటీవల జరిగిన పలు ఎన్ కౌంటర్లలో మావోయిస్టు కీలక నేతలు మరణించిన విషయం తెలిసిందే.



భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా

## జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

- భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం
- కొత్త సీజేఐకి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢీల్లీ,నవంబర్24,(నిజం చెప్తుతాం) భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, జస్టిస్ సూర్యకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు తన సోషల్ మీడియా ఖాతా 'ఎక్స్' లో పేర్కొన్నారు.

# ఆర్టీసీ బస్సులో.. ప్రయాణం సురక్షితం





**- గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం**

రామగుండం నవంబర్ 24,( నిజం న్యూస్)ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని, గోదావరిఖని డిపో మేనేజర్ నాగభూషణం అన్నారు.ఆదివారం గోదావరిఖని బస్టాండ్ నుంచి అయోధ్య, వారణాసి,ప్రయాగ్రాజ్ సూపర్ లగ్జరీ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... గోదావరిఖని బస్సు డిపో నుంచి,పుణ్య క్షేత్రాలకు భక్తుల కోరిక మేరకు,ప్రత్యేక బస్సులను నడుపుతున్నా మని, డిసెంబర్ 6న హంపి, గోకర్ణ, ఉడిపి, మురుం దేశ్వర్,శృంగేరి, ధర్మస్థల,కుకి సుబ్రహ్మణ్య,మంత్రాలయం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేశామని, పెద్దలకు రూ.6600, పిల్లలకు రూ.5000 చార్జి,15న కాణిపాకం, అరుణాచలం,పలని, పాతా శశంభు, మధురై,రామేశ్వరం, శ్రీరంగం,శివకంచి, విష్ణుకంచి, జోగులాంబకు పెద్దలకు రూ.8 వేలు..ప్రారంభిస్తున్న డీఎం నాగభూషణం.పిల్లలకు రూ.6వేలు ఉ ఒదన్నారు.25 న అన్నవరం, సింహాచలం,ఆర్కే బీచ్, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షరామం, అంతర్వేది,పాలకొల్లు, భీమవరం,విజయవాడ,అమరావతికి పెద్దలకు రూ.4200, పిల్ల లకు రూ.3200, 28 న,తిరుపతి, కాణిపాకం,అరుణా చలం,పెద్దలకు రూ.6వేలు,పిల్లలకు రూ.4500 చార్జితో బస్సులను నడపనున్నట్టు తెలిపారు.అయ్యప్ప భక్తుల కోసం శబరిమలైకి ప్రత్యేక బస్సు లను ఏర్పాటు చేశామని,పూరి, ఉజ్జయిని,ద్వారక, షిరిడి పుణ్యక్షేత్రాలకు ఖని బస్టాండ్ నుంచి త్వరలో ప్రత్యేక బస్సులను నడుపుతామని పేర్కొన్నారు. వివరాలకు 7013504982, 7382847596, 7989847927, 9908138036 నెంబర్లలో సంప్రదిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. అసిస్టెంట్ డిపో మేనేజర్ గీత కృష్ణ,మూర్తి,భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పై భగ్గుమన్న సింగరేణి కార్మికులు






**- కార్మికుల హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి..**

రామగుండం నవంబర్ 24,( నిజం న్యూస్)అర్జీ వన్ ఏరియా లో గనులు,డిపార్ట్మెంట్ ల పై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి నిరసన వ్యక్తం చేసిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి.కేంద్ర ప్రభుత్వం 29కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మారుస్తూ శనివారం దేశవ్యాప్తంగా.. అమలులోకి తెస్తున్నట్టు ప్రకటన విడుదల చేయడం పట్ల గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ఆగ్రహం వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న 8గంటల పని విధానాలు మారుస్తూ, కార్మికులకు అందాల్సిన అలవెన్సులు,ప్లేడే లు తదితర సౌకర్యాలను కాలరాస్తు పెట్టుబడిదారులకు అనుకూలంగా 12 గంటలకు పైగా పని చెయ్యాలనికార్మికుల మీద లేబర్ కోడ్ ల రూపంలో పని గంటల ఒత్తిడి తీసుకొస్తున్న బీజేపీ ప్రభుత్వ తీరు పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం యూనియన్ పిలుపు మేరకు గనులు, డిపార్ట్మెంట్ లలో పిట్ కమిటీల ఆధ్వర్యంలో అధికారుల కు వినతి పత్రాలు ఇచ్చి కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.దేశంలో దశాబ్దాల క్రితం అనేక పోరాటాలు చేసి సాధించిన హక్కులను కాలరాసేలా బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లు అమలులోకి తెస్తున్నదని దీని వల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోనున్నారని వారు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చి తెస్తున్నందు వల్ల దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోనున్నారని వారు తెలిపారు.సమ్మెహక్కు కోల్పోవడం,గ్రాట్యుటీ చట్టం, బోనస్ చట్టం, అలవెన్సులు వంటి అనేక హక్కులు కోల్పోతారని కాబట్టి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి పాత చట్టాలనే కొనసాగించాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని జేఏసీ గా ఐక్య వేదిక ఏర్పాటు చేసుకుని పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు మాదన మహేష్,రంగు శ్రీను,బోగె సతీష్ బాబు,మానాల శ్రీనివాస్,ఉప్పులేటి తిరుపతి,వినయ్ కుమార్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న,అజీం పాషా,గుర్రం ప్రభుదాస్,చంద తిరుపతి,భక్తి శ్రీనివాస్, నాయిని శంకర్,గొడిశెల నరేశ్,దొంత సాయన్న,బండి మల్లేష్,బి.సమ్మయ్య, దాసరి శ్రీనివాస్, బొల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిపి సెంట్రల్ జోన్ గా కవిత ను మర్యాద పూర్వంగా కలిసిన వేలేరు ఎస్ఐ అజ్మీరా సురేష్

వేలేరు నవంబర్ 24(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం ఎస్ఐ అజ్మీరా సురేష్ సోమవారం రోజున డిసిపి సెంట్రల్ జోన్ గా అధికార భాద్యతలు చేపట్టిన కవిత ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చము అందచేశారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒక వ్యక్తికి,03 రోజుల జైలు శిక్ష

**- ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు**

రామగుండం నవంబర్ 24, (నిజం న్యూస్)రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో..డ్రంక్ %డ% డ్రైవ్ లో దొరికిన 9 మందిని,సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని,వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా..8 గురికి 16,000 రూ. జరిమానా విధించారు.ఒక వ్యక్తి కి రెండవసారి పట్టుబడగా..03 రోజుల జైలు శిక్ష విధించారు.వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగింది.




# కన్నాయి గూడెం రెవెన్యూ పరిధిలోని రైతులకు పట్టాలి ఇవ్వాలి

**- సిపిఐ ఎంఎల్ నేత జి సక్రు. డిమాండ్.**



గార్ల, నవంబర్ 24, నిజం న్యూస్:- గత 60 సంవత్సరాల పైగా గార్ల మండలం లోని కన్నయ్య గూడెం రెవెన్యూ పరిధిలో వివిధ సర్వే నెంబర్ల యందు భూములు కలిగిన సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న ఇట్టి భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ మండల కార్యదర్శి జి సక్రు రెవెన్యూ అధికారులను కోరారు. గార్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాతో పాటు తాసిల్దారుకు పట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం జీ సక్రూ, మాట్లాడుతూ గత 60 సంవత్సరాల నుండి సేద్యంలో ఉండి ఈ భూములకు పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమని ఈ భూములను సాగు చేస్తున్న కొంతమందికి పట్టాలు ఇచ్చి మరి కొంతమందికి పట్టాలు ఇవ్వకపోవడం విచారకరమని , ఇప్పటికైనా తక్షణం అధికారులు జోక్యం చేసుకొని పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో రైతులు పాలెపు వెంకటేశ్వర్లు, సాంబయ్య, లక్ష్మయ్య, ప్రశాంతు , రాధమ్మ, నక్క ఉపేంద్ర, వెంకటేశ్వరరావు, సీతారాములు, గణేష్ , బానోత్ హస్లీ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక రిజర్వేషన్లు శాస్త్రీయ బద్దంగా లేవు

**- బీసీలకు తీవ్ర అన్యాయం**
**- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి**
**- ఎం సిపిఐ (యు) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 24(నిజం న్యూస్)స్థానిక ఎన్నికల కోసం హడావుడిగా ప్రకటించిన రిజర్వేషన్లు శాస్త్రీయ బద్దంగా లేవని ,రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎం సిపిఐ (యు) వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు కొత్తకొండ రాజమౌళి ఆవేదన వ్యక్తం చేశారు .ఈరోజు నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో అనుమాల రమేష్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు .బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అందుకోసం తమ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ఉన్నాయని కేంద్రంలోని బిజెపి , రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆచరణలో విఫలమై బీసీలకు తీరని ద్రోహం చేశాయని మండిపడ్డారు .బీసీ రిజర్వేషన్ల అంశం కోర్టులో ఉండగానే ఎటు తేలకుండానే ఎన్నికలకు వెళ్లడం ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అన్నారు .జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు .మరోవైపు కొన్నిచోట్ల ఎస్టీ జనాభా లేని దగ్గర ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించారన్నారు .అగ్రవర్ణాల కుట్రలో బీసీలు బలవుతున్నారన్నారు . "మేమెంత మందిమో మాకు అంత వాటా" అనే నినాదాన్ని అందుకొని బీసీ సమాజం మేల్కొని ఉద్యమాలకు సన్నద్ధం కావాలన్నారు .దోపిడి పాలకవర్గాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నాయకులు గుర్రం రవి ,ఆకుల రాజేందర్ ,దండు సమ్మయ్య ,కేశెట్టి సూరయ్య ,శ్రీనివాస్ ,కందికొండ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు .

# సోక్లస్ట్ -2025 ముగింపు కార్యక్రమానికి హాజరైన డైరెక్టర్ వెంకటేశ్వర్లు







రామగుండం నవంబర్ 24, (నిజం న్యూస్) సోక్లస్ట్ 2025 క్రీడల ముగింపు కార్యక్రమాని కి, హాజరైన డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు,డైరెక్టర్ ఈ అండ్ ఎం.ఎం.తిరుమల రావు,బి.వెంకన్న,ఐ ఆర్ టి ఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్),జి.ఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ దేవేందర్,ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,(కన్వీనర్ సోక్లస్ట్-2025 ),ఘనంగా స్వాగతం పలికారు.సంస్థ చైర్మన్ %డ% ఎం.డి ఎన్.బలరాం చొరవతో ఈ సంవత్సరం సోక్లస్ట్ క్రీడలను ఘనంగా..నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు.ఈ సందర్భంగా..వారు మాట్లాడుతూ,సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుండి,విచ్చేసిన ఆఫీసర్లు మరియు వారి కుటుంబ సభ్యులకు స్వాగతం తెలిపారు.ఈ సోక్లస్ట్ ఆటలు తేదీ: 21.11.2025 నుండి, 23.11.2025 మూడు రోజులపాటు,ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని వారు అన్నారు.ఈ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయని వారు అన్నారు.ఇదే స్ఫూర్తితో ముందు ముందు నిర్వహించబోయే ఆటల్లో పాల్గొనాలని అన్నారు.తదనంతరం ఈ మూడు రోజులలో..నిర్వహించిన ఆటలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించి,గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కే.రఘు కుమార్ బి.పి.ఏ రీజినల్ సేఫ్టీ, భూపాలపల్లి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి,ఎస్ ఓ.టు జి.ఎం లలితేంద్రప్రసాద్,కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,అబ్దుల్ ఖాదీర్ ఏజెంట్ శాంతికని (సో క్లస్ట్ కోఆర్డినేటర్)అన్ని ఏరియాల సీనియర్ అధికారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకై రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు - ఎమ్మెల్యే

జడ్చర్ల నవంబర్ 24, (నిజం చెపుతాం) నవాబ్ పేట్‌లో ఇందిరమ్మ యూనిఫామ్ చీరలు మరియు 85 కళ్యాణ లక్ష్మి%-%షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నవాబ్ పేట్ మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమానికి నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాలలో భాగస్వామ్యమై ఉన్న మహిళలకు ఎమ్మెల్యే గారు స్వయంగా యూనిఫామ్ చీరలను అందజేశారు. మహిళల ఆత్మనిర్భరత, సామాజిక%-%ఆర్థిక సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పలు సంక్షేమ కార్యక్రమాల్లో ఇది ఒక కీలక అంశమని అన్నారు.తదుపరి మండల పరిధిలోని అర్హులైన



లబ్ధిదారులకు (85)కళ్యాణ లక్ష్మి %-% షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. పేద కుటుంబాల బాలికల వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ఎంతోమంది కుటుంబాలకు అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**- అరెస్టు చేసిన మావోయిస్టు లను వెంటనే కోర్టులో హాజరుపర్చాలి**

నవంబర్ 24 సూర్యాపేట (నిజం చెపుతాం)ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేసి,కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు లతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో నేడు నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్ యందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా%శ్రీ%ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక రాష్ట్ర నాయకులు: పల్స యాదగిరి మాట్లాడుతూఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను,ఆదివాసీలను లక్ష్యం చేసుకొని ఎన్ కౌంటర్ పేరిట కాల్చి చంపడాన్ని ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు.రాజ్యాంగపరమైన, చట్టపరమైన నియమాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వం మానవహననానికి పాల్పడడం సరైనది కాదన్నారు. ఈ ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేసి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు.అట్లాగే అరెస్టు చేసిన మావోయిస్టు లను వెంటనే కోర్టులో హాజరు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో.. ప్రజాసంఘాల ఉమ్మడి వేదిక నాయకులు:బెల్లి నాగరాజు, దాసు,సోమయ్య,రాజు,ఎస్ నరసయ్య,పర్వతం చందు, గోపి,సుధాకర్,మానవ హక్కుల వేదిక నాయకులు: గడ్డం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




# బీసీలను నమ్మించి దగా చేసిన చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**- బీసీ జాగృతిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లికృష్ణ యాదవ్**



జడ్చర్ల నవంబర్ 24, (నిజం చెపుతాం) జడ్చర్ల మండల విద్యా వనరులకేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేననాయకులతో కలిసి బీసీ జాగృతిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లికృష్ణ యాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేశాకే ఎన్నికలను నిర్వహిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం జీవో 46 తో బీసీల గొంతు కోసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 జనాభా ప్రకారం %ఎ%ఎస్సీ,లకు 15శాతం ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం ,2024 లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ఆధారంగా రాష్ట్రంలో బీసీల జ న ా బ , ా న ం 6శాతానికపైగాచూయించబీసీలకుకేవలం 23 శాతం రిజర్వేషన్ లను కేటాయించ డం వెనక బీసీలను రాజకీయంగా అణచి వేసే కుట్ర దాగుందని, రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంవల్లే కేంద్ర ప్రభుత్వంపై చిత్తశుద్ధితోపోరాడలేదని మెజార్టీ ప్రజలకు సమాన అవకాశాలు కల్పించకపోవఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గొడుగు నర్సిములు, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్,మండల కార్యదర్శి సురభి రఘు, పట్టణ అధ్యక్షులుశివరాములునియోజకవర్గం కార్యదర్శి రామస్వామి,, నెక్కొండ చారి, జంబు లయ్య తదితరులు పాల్గొన్నారు.డం సామాజిక న్యాయస్ఫూర్తికి విరుద్ధమని అన్నారు .

# గుడిపాటి నర్సయ్య ఎన్నికపై హర్షం

**- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల కరుణాకర్**



నాగారం నవంబర్ 24. నిజం చెపుతాండిసిసి అధ్యక్షుడిగా గుడిపాటి నర్సయ్య ఎన్నిక కావడం పట్ల నాగారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల కరుణాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సయ్య వంటి అచంచల వైఖరి, పార్టీకి అండగా నిలిచే నాయకుడు డిసిసి పగ్గాలు చేపట్టడం కాంగ్రెస్ బలోపేతానికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు. జిల్లా స్థాయిలో పార్టీ పునర్నిర్మాణం, కార్యకర్తలకు న్యాయం, ప్రజలకు చేరువయ్యే నాయకత్వం నర్సయ్య ద్వారా సాధ్యమవుతుందని కరుణాకర్ పేర్కొన్నారు. ఆయన ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొన్నట్లు తెలిపారు

# ప్రజావాణి లో ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేసిన మారబోయిన రవి యాదవ్








శేరిలింగంపల్లి, నవంబర్ 24 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - సోమవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్ లోని గోపీనగర్, నెహ్రూనగర్, డూబే కాలనీ, సురభి కాలనీ, పాపిరెడ్డి కాలనీ/ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ప్రజావాణి కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి హేమంత్ భోర్కడే కి వినతి పత్రం అందజేశారు. క్రింది విధంగా విభాగాల వారీగా వివరాలు అందజేస్తున్నాము.(ఐ) సామాన్య అభివృద్ధి పనులు: - గోపీనగర్ బీసీ, హాస్టల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మించి మనవి, పాపిరెడ్డి కాలనీ అండర్‌పాస్ రైల్వే బ్రిడ్జ్ వద్ద వర్షపు నీరు నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకోవాలి. పాపిరెడ్డి కాలనీ నుండి 100 ఫీట్లు రోడ్డుకు సిసి రోడ్ కలిపే హౌస్ సెటిల్‌మెంట్ పనులు చేపట్టాలి. ఈ రోడ్ చాలా ముఖ్యమైనది ఎందుకంటే ఈ రోడ్‌పై ఎక్కువ ట్రాఫిక్ సమస్యలు. కంటి దీనిని ప్రధానందరకి విజ్ఞప్తి. డూబే కాలనీ పార్క్ అభివృద్ధి చేయవలెను. సురభి కాలనీ పార్క్ అభివృద్ధి చేయవలెను. ఓల్డ్ లింగంపల్లిలోని ముస్లిం శ్మశానవాటికను శుభ్రం చేసి జీహెచ్ఎంసీ ఆధీనంలో ఉంచాలి. (%ఱఱ%) సి.సి రోడ్ల నిర్మాణం:- ఇంటి నెం. 13-55 ఎస్. సంజీవయ్య ఇంటి ప్రక్క నుండి %ా%. భారతి ఇంటి లైన్ లో ఇంటి నెం. 12-27 మల్లేశం ఇంటి వరకు సీసీ రోడ్డు వేయించాలని మనవి. - కోమటి రాము దుకాణం నుండి ఇంటి నుండి 13-14/3/2/1 ఇంద్రాణి (నిర్మల) ఇంటి వరకు సీసీ రోడ్డు వేయించాలని మనవి. - ఇంటి నెం 13-14/13 జి.సి.ఎం బాబు రావు ఇంటి నుండి ఇంటి నెం. 13-14/14/బి, నర్సింహ ఇంటి వరకు మరియు 13-14/15/ఈ, జగదాంబ ఇంటి నుండి గోలి సత్తయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు వేయించాలని మనవి. - దుర్గామాత గుడి నుండి ఇంటి నెం. 13-64/1/1 శేఖర్ గౌడ్ కళ్ళు దుకాణం వరకు సీసీ రోడ్డు వేయించాలని మనవి. (%ఱఱఱ%) డ్రైనేజ్ పైప్‌లైన్ సమస్యలు:- ఇంటి నెం 13-14/6/1 కే. నాగరాజు ఇంటి నుండి 13-14/3/2/1 ఇంద్రాణి (నిర్మల) ఇంటి వరకు డ్రైనేజ్ మంచి నీట్ పైప్ లైన్ వేయించాలని మనవి. ఇంటి నెం 13-60/7 ట్రేస్ అశోక్ ఇంటి నుండి 13-14/14 శ్రీమతి దివ్య ఇంటి పక్క నుంచి 13-14/3/2/1 నిర్మల ఇంటి వరకు డ్రైనేజ్ పైప్ లైన్ వేయించాలని మనవి. - ఇంటి నెం 13-14/13 జి.సి.ఎం బాబు రావు ఇంటి నుండి ఇంటి నెం. 13-14/14/బి, విజయ్ ఇంటి వరకు మరియు 13-14/15/ఈ, జగదాంబ ఇంటి నుండి గోలి సత్తయ్య ఇంటి వరకు డ్రైనేజ్ వేయించాలని మనవి. - దుర్గామాత గుడి నుండి ఇంటి నెం. 13-64/1/1 శేఖర్ గౌడ్ కళ్ళు దుకాణం వరకు డ్రైనేజ్ పైప్ లైన్ వేయించాలని మనవి. ప్రస్తుతం ఉన్న డ్రైనేజ్ పైప్‌లైన్ పూర్తిగా దెబ్బతిన్నది. అందువలన పాత పైపులను తీసివేసి కొత్త పైపులను వేయించాలి. (%ఱఴ%) విద్యుత్ సౌకర్యాలు:- గోపీనగర్ 5వ బ్లాక్ ఎల్లమ్మ దేవాలయం వెనుకభాగంలో విద్యుత్ స్తంభం అవసరం ఉంది. నెహ్రూ నగర్ కాలనీ వద్దర బస్తీలో వీధి దీపాలు అవసరం, విద్యుత్ స్తంభాలు అవసరం ఉన్నవి. గోపీనగర్ హౌస్ నెం. 12-25 ఇంటి వద్ద, వి.శంకర్ గారి ఇంటి సమీపంలో విద్యుత్ వైర్ లో లైట్ మార్చాలే. హౌస్ నెం. 13-1 వద్ద ఉన్న కిరాణా షాప్ దగ్గర విద్యుత్ వైర్లు చాలా తక్కువ ఎత్తులో వేలాడుతూ ఉండటం వల్ల ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. వెంటనే దానిని సరిచేయాలి. అని పేర్కొన్నారు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ప్రజల ప్రాథమిక సమస్యల పరిష్కారం ప్రభుత్వం యొక్క మొదటి బాధ్యత. ఈ సమస్యలపై మున్సిపల్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ సమస్యలుతక్షణం పరిష్కరించేలా మేము నిరంతరం పోరాటం చేస్తాము అన్నారు. ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటాచారి, గద్దం శ్రీనివాస్, వాకిటి శంకర్, శ్రీకాంత్ యాదవ్, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి...**



మాడ్గుల నవంబర్ 24(నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార రాములు అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కొల్కులపల్లి తాజా మాజీ ఎంపిటిసి బట్టు కిషన్ రెడ్డి మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆయన సమకూర్చిన 2500 రూపాయలు అదేవిధంగా యువజన కాంగ్రెస్ నాయకుడు గజ్జ సత్యం 50కిలోల బియ్యం, కొప్పుల శేఖర్ గౌడ్ 25 కిలోల బియ్యం మృతుని కుటుంబానికి సోమవారం గ్రామ నాయకులతో కలిసి పరామర్శించి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేవరకొండ శ్రీనివాస్ ,గజ్జ వెంకటేశ్వర్లు,గ్యారయాదయ్య ,నక్కామోయిన రాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన మంద ప్రవీణ్ రెడ్డి



వంగూరు నవంబర్24(నిజంచెబుతాం)నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని చౌదరిపల్లి గ్రామంలో సోమవారం గత కొన్ని రోజుల క్రితం వచ్చిన వర్షాల కారణంగా రోడ్లన్నీ కొట్టుకపోవడంతో, సీసీ రోడ్ల వెంట గుంతల గుంతలు కావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యలను గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు గ్రామపంచాయతీలో నిధులు లేవని తేల్చి చెప్పడం జరిగింది. దాంతో గ్రామ మంద ప్రవీణ్ రెడ్డి సమస్యలు పరిష్కరించడానికి ముందుకు రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామానికి తన వంతు సాయం చేయడానికి ఎప్పుడు వెనకాడనని, గ్రామ అభివృద్ధి కోసం జెసిబి, డోజర్, ట్రాక్టర్ల,సహాయంతో గ్రామంలో మట్టిని పోయించారు. కార్యక్రమంలో మంద ప్రవీణ్ రెడ్డి ,గ్రామ కార్యదర్శి గంగారం, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి పర్సనల్ డైరెక్టర్‌కి సన్మానం...



గండిపేట్, నవంబర్ 24 (నిజం చెపుతాం): జలమండలి పర్సనల్ డైరెక్టర్ గా ఇప్పటివరకు వివిధ హోదాలో ఎస్సీ ఉద్యోగుల కోసం అందించిన సేవలను గుర్తించుగా మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సన్మానించారు. రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు పర్సనల్ డైరెక్టర్ లో ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణ యాదవ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి..





**- నవంబర్ 26 న సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయండి..**

**- సింగరేణి జేఏసీ కార్మిక సంఘాల డిమాండ్**

రామగుండం నవంబర్ 24, (నిజం న్యూస్)గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఏఐటియుసి,ఐఎన్టీయుసి, సిఐటియు మరియు టిబిజికెఎస్ సంఘాల నాయకులు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని,కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని సింగరేణి జేఏసీ కార్మిక సంఘాలు ఏఐటియుసి,ఐఎన్టీయుసి, సిఐటియు మరియు టిబిజికెఎస్ నాయకులు డిమాండ్ చేశారు.భారత పారిశ్రామిక రంగాన్ని, పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించడానికి,భారత కార్మిక రంగాన్ని రెక్కలు తెగిన పక్షులుగా మార్చి, దోపిడి శక్తులకు ఎదురులేకుండా చేయడానికి కార్మికవర్గం పోరాడి సాధించుకున్న రక్షణ కవచాలైన 29 కార్మిక చట్టాల్ని చట్ట స్వభావం లేని నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని కార్మిక సంఘాలన్నీ ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నాయని సింగరేణి కార్మిక సంఘాల నాయకులు కొరిమి రాజ్ కుమార్,టి.రాజారెడ్డి,దాస్, మాదాసు రాంమూర్తి లు పేర్కొన్నారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో జరిగిన,సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ...గతంలో ప్రభుత్వ కుట్రని గుర్తించి కార్మిక సంఘాలన్నీ గత పది సంవత్సరాల నుండి అనేక పోరాటాలు,సమ్మెలు చేసినా దిగిరాని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తన మంద బలంతో నవంబర్ 21 నుండి,దేశంలో అమలు చేయడానికి నిస్సిగ్గుగా నిర్ణయం తీసుకుందని వారు విమర్శించారు. ఈ సమావేశంలో.. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు సయ్యద్ సోహేల్, ఆకునూరి శంకరయ్య, ఆజీం పాషా,మడ్డి కిరణ్,కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం ఎ గౌస్,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తో పాటు, ఐఎన్టీయుసి,సిఐటియు, టిబిజికెఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కోపుల తండా, భాగ్నీ తండాల్లో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పరిశు భ్రత, దోమ నియంత్రణపై విస్తృత అవగాహన కార్యక్రమం





**హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూసా మహమ్మద్**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి నవంబర్ 24(నిజం న్యూస్)పర్వతగిరి%-%చౌటపల్లి గ్రామ:గ్రామీణ ప్రాంతాల్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నిరోధించడానికి పర్వతగిరి పీహెచ్సి వైద్య శాఖ బృందం కోపుల తండా మరియు భాగ్నీ తండాల్లో విస్తృతస్థాయిలో హెల్త్ ఎడ్యుకేషన్ %డ% ఎన్విరాన్‌మెంటల్ సానిటేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం గ్రామస్తుల్లో విశేష స్పందనను రాబట్టింది.ఈ కార్యక్రమంలో చౌటపల్లి కేంద్రానికి చెందిన ఆశా కార్యకర్తలు నవనీత, కోమల సక్రియంగా పాల్గొని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ మహిళలు, పెద్దలు, యువతకు ఆరోగ్య సూచనలు అందించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూసా మహమ్మద్కార్యక్రమానికి ప్రధాన మార్గదర్శకుడిగా వ్యవహరించిన పర్వతగిరి పీహెచ్సి హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ మూసా మహమ్మద్, గ్రామస్తులకు దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వ్యాధుల లక్షణాలు, ప్రమాదాలు, మరియు సమర్థవంతమైన నివారణ చర్యలపై వివరించారు.ఆయన మాట్లాడుతూ:"మన ఇంటి ముందు, వెనుక భాగాలలో కొద్ది నీరు నిల్వ ఉన్నా దోమల పెరుగుదలకు కారణమవుతుంది. ఇది పెద్ద సమస్యలకు దారితీస్తుంది. అందుకే ప్రతి కుటుంబం పరిశుభ్రతను ఒక నిత్యకర్తవ్యంగా తీసుకోవాలి" అని తెలిపారు. సమగ్ర పరిశుభ్రతపై సూచనలు అతను గ్రామస్తులకు కింది కీలక సూచనలు చేసినట్లు తెలియజేశారు: ఆరోగ్య సిబ్బంది సేవలపై ప్రశంసలు గ్రామ ప్రజలు ఆశా కార్యకర్తల సేవలను కొనియాడారు. ఇంటింటికి వెళ్లి దోమల నివారణపై అవగాహన కల్పించడం, పిల్లలకు శుభ్రత అలవాట్లు నేర్పించడం పట్ల ప్రశంసలు వెల్లువెత్తాయి.

# నవంబర్28,29 తేదీలలో మరిపెడలో సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

**- సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న**




మహబూబాబాద్,24,నవంబర్, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్) సోమవారం మున్సిపల్ కార్మికుల సమావేశం గద్దం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కుమ్మరి కుంట్ల నాగన్న పాల్గొని మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం తోటి ఈ రాష్ట్ర ప్రభుత్వాలు పని చేయించుకోవడం జరుగుతుంది కాబట్టి వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పని భద్రత కల్పించాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అర్హులైన పతి కార్మికుడికి ప్రమోషన్ ఇవ్వాలని గత సంవత్సరం నుండి చనిపోయిన కార్మికుల స్థానాల్లో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కార్మికుడు చనిపోతే మట్టి ఖర్చుల కింద 50000 రూపాయలు ఇవ్వాలని. కార్మికులకు బట్టలు బ్లౌజులు నూనెలు సబ్బులు ఇవ్వాలని అన్నారు పండగలకు సెలవు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కంపెల్లి శ్రీనివాసు. గుర్రాల పుష్పరాజ్ తప్పెట్ల శ్రీకాంత్ దాసరి మనోహర్ ముత్తమ్మ సైదులు రాము అంజయ్య వెంకన్న సుమన్ సురేష్ రాజు మంజుల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రత్తిపల్లిలో మహిళా సంఘాలకు చీరలు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్



మునుగోడు నవంబర్ 24 (నిజం న్యూస్): మునుగోడు మండలం రత్తిపెల్లి గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు అయినటువంటి అక్క చెల్లెళ్లకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రామంలోని ఆడ పడుచులకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో.రత్తిపల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు జ్యోత్స్న, వి ఓ ఏ సుజాత, రేషన్ డీలర్ రామచంద్రం,ఫీల్డ్ అసిస్టెంట్ సుదర్శన్, అంగన్వాడీ టీచర్ మంగమ్మ,రాసమల్ల వెంకన్న, చొల్లేటి వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ

**- పంపిణి కార్యక్రమములో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సాయి**




డిండి నవంబర్ 24, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రములో సోమవారము రోజున మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు గడ్డమీది సాయి గారి ఆధ్వరములో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చెయ్యడము జరిగిందిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గడ్డమీది సాయి మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ మరియు బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావ్ గారి సూచన మేరకు డిండి మండల కేంద్రములో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ చెయ్యడము గత ప్రభుత్వంలో మహిళలకు నాశిరకం చీరలు ఇవ్వడంతో ప్రభుత్వ ధనం వృధా అయిందని ఆరోపించారు.ఇట్టి కార్యక్రమములో మండల నాయకులు, మహిళా సంఘం వారితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటి అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నాణ్యమైన, అందమైన చీరలను మహిళలకు అందిస్తుందని గర్వంగా చెప్పుకున్నారు. మహిళలు ప్రతి రంగంలో ముందుంటున్నారని, ప్రజా ప్రభుత్వంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు ఒక గ్రామం లో అభివృద్ధి చెందాలన్నా, ఒక రాష్ట్రం,ఒక దేశం అభివృద్ధి చెందాలన్నా మహిళల పాత్ర ఎంతో ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం ఏ రంగంలో చూసినా మహిళలదే పై చేయి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ౠమాజీ ఉప సర్పంచ్ పోలం లక్ష్మణ్, మండల నాయకులు బాదామోని శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్ కలీం, భూషిపాక బాలయ్య, నల్లగంతుల శివ మరియు సంఘబంధం అధ్యక్షురాలు కళమ్మ, ఎల్లమ్మ, వెంకటమ్మ గ్రామ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు మణెమ్మ, ఫరీదా బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు...

## డిండి మండల సర్పంచ్ అభ్యర్థుల రిజర్వేషన్లు ఖరారు

డిండి,నవంబర్ 24 నిజంచెపుతాం : గుండ్లపల్లి మండలంలోని 39 గ్రామపంచాయతీలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మండల కేంద్రమైన డిండి గ్రామపంచాయతీ జనరల్ కాగా మండలంలోని బొగ్గుల దొన (ఎస్సీ మహిళ) బొలనపల్లి (ఓసీ మహిళ). బ్రాహ్మణపల్లి (ఎస్టీ జనరల్) బురాన్పూర్ తండా (ఎస్టీ జనరల్) చెరుకుపల్లి (ఎస్సీ జనరల్) డాక్య తండ (ఎస్టీ జనరల్) దాసరి నెమలిపూర్ (బీసీ మహిళ)దేవత్ పల్లి తండా (ఓసీ జనరల్) గదరాల్ తండా (ఎస్టి జనరల్) గోన బోయినపల్లి ( ఎస్సీ జనరల్ )గోన కోల్ (ఓసి జనరల్) గుండ్లపల్లి (ఓసీ జనరల్)హజ్యాతండ (ఎస్టీ మహిళ)జాల్ తండా (ఎస్టి మహిళా)జేత్యా తండా ( ఓసి జనరల్)కాటిక బండ తండ (ఎస్టి మహిళ) కాలియా తండా (ఎస్టీ జనరల్)కామేపల్లి (ఎస్సీ జనరల్)కందుకూర్ (ఎస్సీ జనరల్), కానా పూర్ ( ఓసి మహిళా) కింది శేషాయికుంట (ఓసి జనరల్) కొత్తతండా (ఎస్టీ జనరల్) కుందేలుబాయితండా (ఎస్టి జనరల్), నగార దుబ్బతండ (ఎస్టి మహిళ)కు రిజర్వ్ అయింది. అదేవిధంగా నిజాంనగర్ (ఓసి మహిళా) పడమటి తండా (ఎస్ టి మహిళ)పెద్ద తండా (ఓసీ మహిళా) ప్రతాప్ నగర్ (ఎస్టి మహిళ)రహమంతపూర్ (ఎస్సీ మహిళా)రత్నా తండా (ఎస్టీ మహిళ )శక్రు తండా (ఎస్టి జనరల్ ) శాంతిగూడెం (ఓసీ జనరల్ ) సింగరాజుపల్లి (ఎస్టి మహిళ) టి.గౌరారం (ఎస్సీ మహిళా) తవ క్లాపూర్ (బీసీ జనరల్ ) వావిల్ కోల్ (ఓసి మహిళా ) వీర బోయినపల్లి (ఓసి మహిళా)ఎర్రగుంటపల్లి (ఓసి జనరల్)ఎర్రారం (ఓసి మహిళ )కు రిజర్వు అయ్యాయి.

## పున్న కైలాష్ నేత జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నిక పట్ల హర్షం

**- మాజీ సింగిల్ విండో డైరెక్టర్- పోల వెంకటేష్ డిండి మండల మైనారిటి అధ్యక్షులు- అబ్దుల్ ఖాదర్ మొహమ్మద్**




డిండి నవంబర్ 24, నిజంచెపుతాం:నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన పున్న కైలాష్ నేత గారికి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిండి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పోలా వెంకటేష్ మరియు అబ్దుల్ ఖాదర్ హర్షం వ్యక్తం చేశారు, పోల వెంకటేష్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమంలో జేఏసీ నేతగా కీలకంగా వ్యవహరించి తెలంగాణ ఉ ద్యమంలో యువతరాని మేల్కొని తెలంగాణ ఉద్యమానికి ఊపుతీసుకోవచ్చిన మరియు బాసటగా నిలిచిన అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నందున తగ్గ కష్టానికి బడుగు బలహీన వర్గాల జ్యోతి పేదల పెన్నిధి ధైర్య శాలి పార్టీ విరవిధేయుడుగా ఉన్నందున అతనియొక్క సేవలను గుర్తించి నేడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ పున్న కైలాష్ నేతకు జిల్లా అధ్యక్ష పదవి కేటాయించినందుకు గాను తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, నల్లగొండ జిల్లా మంత్రివర్యులు కె వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ గారికి అధ్యక్షపదవికి సహకరించిన మంత్రులకు పార్లమెంట్ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృత్షతలు తెలిపారు.

## కిష్టాపురం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ




మునుగోడు నవంబర్ 24 (నిజం న్యూస్): మునుగోడు మండలం కృష్ణాపురం గ్రామంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు అయినటువంటి అక్కా చెల్లెళ్ళకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా గ్రామంలోని ఆడ పడుచులకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, మాజీ జెడ్పిటిసి జాజుల అంజయ్య గౌడ్, మునుకుంట్ల మల్లయ్య, మునుకుంట్ల గోపాల్, ఉమ్మెత్తల కొండయ్య, నందిపాటి మారయ్య, వి ఓ ఏ మనుకుంట్ల నాగేంద్ర, సురిగి పెంటమ్మ, మునుకుంట్ల సత్తమ్మ, సుక్క లక్ష్మమ్మ, మునుకుంట్ల ప్రేమలత, జాజులు అండాలు తదితరులుపాల్గొన్నారు...

## ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆధ్వర్యంలో వృద్ధులకు చీరల పంపిణీ






**- ఉమ్మడి నల్గొండ సీనియర్ సభ్యులు వీపూరి పరంకుశం**
**- 80 మంది వృద్ధులకు చీరలు చెద్దర్లు ఉచిత పంపిణీ**

శాలిగౌరారం నవంబర్24( నిజం చెపుతాం ) జాతీయ మానవ హక్కుల మండలి నేషనల్ చైర్మన్ ఫౌండర్ డాక్టర్ పి సంపత్ ఆదేశాల మేరకు తెలంగాణ స్టేట్ చైర్మన్ సిహెచ్ వెంకటేశ్వర్లు సూచనలు ఉ మ్మడి నల్గొండ జిల్లా సీనియర్ ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు పరంకుశం ఆధ్వర్యంలో కీర్తిశేషులు ఇనుగంటి గోపాలకృష్ణ శర్మ అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం గా వారి కుమారులు జగదీశ్వర్ శర్మ లక్ష్మ నరసయ్య శర్మ రామయ్య శర్మ కూతురు అల్లుడు వరలక్ష్మి ఉపేందర్ శర్మ దాతల సహాయంతో ఎం జి కొత్తపల్లి గ్రామంలో సుమారు 80 మంది వృద్ధ మహిళలకు పురుషులకు చెద్దర్లు చీరలు పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాలిగౌరారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి సైదులు మరియు విలేజ్ పోలీస్ అధికారి నజీరుద్దీన్ దాత లక్ష్మీనరసయ్య శర్మ మరియు ఎన్ హెచ్ ఆర్ సి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ జరిగింది ఎన్ హెచ్ ఆర్ సి చేసే ప్రతి కార్యక్రమానికి టెంటు కుర్చీలను ఉచితంగా సరఫరా చేస్తున్న బోలేపల్లి సైదులు కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము ఈ కార్యక్రమంలో బుల్లెపల్లి సైదులు స్థిరపంగి రఘు సిరుపంగి కృష్ణ సాయి నార్కెట్పల్లి పరమేశం మాతంగి శ్రవణ్ బట్టు లతీఫ్ కొమ్ము మల్లేష్ గ్రామంలోని యువకులు మహిళలు పాల్గొన్నారు

# పలు గ్రామాల్లో చాప పిల్లల పంపిణీ

తుర్కపల్లి, నవంబర్ 24(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చాప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా జానకి రాములు ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ముదిరాజుల అభివృద్ధి కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని...రాష్ట్రంలోని అన్ని చెరువులకు,కుంటాలకు , సొసైటీలకు చాప పిల్లలను పంపిణీ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,రాష్ట్ర మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మరియు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి, మత్స్యశాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మెట్టు సాయికుమార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ మహిళ జిల్లా



చైర్మన్ బోయిని ఝాన్సీ ముదిరాజ్, ఫిషర్ మెన్ జిల్లా నాయకులు తుమ్మల కర్ణాకర్ ముదిరాజు, సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## జనసైనికుడు శీలం దుర్గారావు కుటుంబానికి 5 లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేత

**- కార్యకర్తల కుటుంబలకు కొండంత అండగా నిలుస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్**
**- మిర్యాలగూడ నియోజకవర్గం జనసేన నాయకులు కోట్రా గోవర్ధన్**



అడవిదేవులపల్లి:నవంబర్ 24(నిజం న్యూస్)పార్టీ కార్యకర్తల పట్ల ముందు చూపు వారి కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తున్న గొప్ప నాయకుడు ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గం నాయకులు కోట్రా గోవర్ధన్ అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన అడవిదేవులపల్లి మండలంలోని జనసైనికుడు శీలం దుర్గారావు కుటుంబానికి 5 లక్షలు ప్రమాద బీమా చెక్కును జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ మేకల సతీష్ రెడ్డి చోరువతో మరియు జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్,తాడేపల్లి లో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు చేతుల మీదుగా వాలంటీర్ కోట్రా గోవర్ధన్ అందజేశారు.ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకునే పవన్ కళ్యాణ్ పార్టీ సభ్యత్వం తీసుకునే ప్రతి కార్యకర్తకు 5 లక్షల ప్రమాద బీమా కల్పించడం ద్వారా ఏదైనా అనుకోని పరిస్థితుల్లో కార్యకర్త మరణించినా ప్రమాదానికి గురైనా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందే విధంగా చేయూతనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్ళూరి,మిర్యాలగూడ నియోజకవర్గం నాయకులు కోట్రా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అడవిదేవులపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ



అడవిదేవులపల్లి :నవంబర్ 24(నిజం న్యూస్) అడవిదేవులపల్లి మండల కేంద్రంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో మహిళ స్వయం సహాయక సంఘం సభ్యులు అయినటువంటి అక్కా, చెల్లెళ్లకు ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా గ్రామంలోని సమ భావన సంఘం ఆడపడుచులకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే రేషన్ కార్డులో పేరు ఉండి 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను ఇవ్వడం జరుగుతుందని అడవిదేవులపల్లి మండల ఎంపీడీవో మోసిన్ అలీ తెలిపారు. మహిళలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు తీసుకువచ్చి ప్రభుత్వం మహిళలకు అందించే చీరను తీసుకోవాలని చెప్పటం జరిగింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చీరను ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీఎం కె. రమణాకర్, గ్రామ పంచాయతీ సెక్రటరీ దుర్గయ్య, మిర్యాలగూడ మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ కంచుకోమ్ముల శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, బండి నరసింహారావు,గోపగాని హనుమంతు, పసుపులేటి అజయ్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అపర్ణ, విఓఏలు, ఏజీపి శ్రీనివాస్, మరియు గ్రామ పెద్దలు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ నాయకుడు

తుర్కపల్లి, నవంబర్ 24(నిజం చెపుతాం) : ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి బీర్ల అయిలయ్య కి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమితులు అయినా సందర్భంగా అయన నివాసం లో మర్యాదపూర్వకం కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు దానబోయిన నరేష్ ముదిరాజ్.



## మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేసిన తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

**- ఎరుకల వెంకటేష్ గౌడ్.**

తుర్కపల్లి, నవంబర్ 24(నిజం చెపుతాం) :యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ%శీ% ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ సోమవారం రోజున గ్రామంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేసినట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,దేవరుప్పల బాలయ్య,ధ్యాన బోయిన బొందయ్య,జేరిపోతుల చంద్రయ్య,విఓఏలు ఉమ సరిత తదితరులు ఉన్నారు.



## ఇందిరమ్మ చీరల పంపిణీ



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 24,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం వెంకంభావి తండలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ పథకమైన ఇందిరమ్మ చీరలను ప్రతి మహిళకు అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పానుగోతు బాలు నాయక్,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరెంటోతు రమేష్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు పాను గోత్ కృష్ణ,వద్య శంకర్,భాస్కర్,గౌస్య, హథిరాం,నగేష్,వి బి కే దాస్య,రఘు,మోత్య,మహిళా సంఘ నాయకురాలు,తదితరులు,పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దండు మల్కాపురం గ్రామంలో ఇందిరమ్మ మహిళ శక్తి చీరల పంపిణీ

**- కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్**



చౌటుప్పల్,నవంబర్24(నిజం చెపుతాం):తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ ల ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళ శక్తి చీరలు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం దండు మల్కాపురం గ్రామంలో మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస రావు,గ్రామశాఖ అధ్యక్షులు మునుకుంట్ల రాజు గౌడ్,మార్కెట్ డైరెక్టర్ ఎండీ గౌస్ ఖాన్,గ్రామ కార్యదర్శి పాల్వాయి రమాదేవి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా సంఘాల లీడర్లు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోసం కలెక్టర్‌ను ఆశ్రయించిన వృద్ధ దంపతులు



ఆలేరు నవంబర్ 24 (నిజం చెపుతాం) ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ధర్మ రమణమ్మ సోమిరెడ్డి దంపతులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ దుస్థితిని వివరించారు.దంపతులు మాట్లాడుతూ తాము ఎంతో కష్టపడి సంపాదించిన 12 ఎకరాల వ్యవసాయ భూమిని ప్రేమతో తమ ఇద్దరు కొడుకులకు సమానంగా పంచిపెట్టామని,అయితే ప్రస్తుతం వారు తమ బాగోగులు పట్టించుకోవడం లేదని విన్నవించారు.జీవన భృతి ఇవ్వకపోవడంతోపాటు,తమను విస్మరించడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వెల్లడించారు.ఈ నేపథ్యంలో ఇద్దరు కొడుకులకు ఇచ్చిన భూమిని తిరిగి తమ పేర్లకు మార్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను దంపతులు కోరారు.ఇటీవల వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన మరో సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించి,కొడుకుకు ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసినందుకు కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా తమ సమస్యను కూడా దయతో పరిశీలించి న్యాయం చేయాలని అభ్యర్థించారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం



చౌటుప్పల్,నవంబర్24 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మలదారులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. సోమవారం రోజు అనగా నవంబర్ 24 న 15వ రోజు సందర్భంగాఅన్న సంతర్పణ కార్యక్రమాన్ని చెరుకు అశోక్ గౌడ్-సంతోష దంపతులు,వారి కుమారులు చైతన్య గౌడ్,రామ్ చరణ్ గౌడ్ మరియు వరద హనుమాన్-దీపిక దంపతులు,వారి కూతురు సాయి చంద్రిక,కుమారుడు శశిధర్ లు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించారు.అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని,వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని, అయురాఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియ3ు శివదీక్ష మాలదారులు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,మారగోని గణేష్ గౌడ్,స్వాములు పోల్దాస్ రాజు,చెరుకు రాము,దాసరి మురళిస్వామి,చెవగొని గణేష్,మార్గం శేఖర్,బందారాపు శివగౌడ్ ఉప్పాగుల శ్రీశైలం,అందొజు సన్నిధ్ చారి,బోడిగే భాను గౌడ్,చెరుకు చైతన్య,చందు గౌడ్,తోర్పునూరి సాయి,సాయిలు గౌడ్,శివ ప్రసాద్ గౌడ్,కల్యాణ్ స్వామి మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి ఆలయం కమిటి సభ్యులు,చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రియల్ ఎస్టేట్స్ వ్యాపారులు,పారిశ్రామిక వేత్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**- సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కల్లూరి మల్లేశం డిమాండ్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 24(నిజం చెపుతాం)కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కల్లూరి మల్లేశంలు డిమాండ్ చేశారు. సోమవారం రోజున స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్ యాజమాన్యాలకు మేలు చేసి నాలుగు లేబర్ కోడ్ లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని వాటి అమలు కోసం నవంబర్ 21న నోటిఫికేషన్ విడుదల చేసిందని వెంటనే నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.నవంబర్ 26న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా జరిగే నిరసన కార్యక్రమంలో కార్మికులు,ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచుతూ యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును,సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేస్తూ...యాజమాన్యాలకు అనుకూలంగా అనేక అంశాలను లేబర్ కోడ్ లలో పొందుపరిచి లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు.300 లోపు కార్మికులు పనిచేసే పరిశ్రమలను యాజమాన్యాలు ఏవిధమైన అనుమతులు లేకుండా నష్టాలు వస్తున్నాయి అనే పేరుతో మూసివేసే అధికారం యాజమాన్యాలకు కట్టబెట్టారని,పరిశ్రమలలో పర్యవేక్షణ చేసే ఫ్యాక్టరీస్ ఇన్స్పెక్టర్ ను తొలగించి వారి స్థానంలో ఫెసిలిటేటర్ ను తీసుకువచ్చారని మరో వైపు పరిశ్రమలలో సంవత్సరాల తరబడి పనిచేసే వారినీ పర్మినెంట్ చేసే విధానం ఎత్తివేశారని వారి స్థానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయ్ నీ తీసుకువచ్చి కార్మికులకు పని భద్ర లేకుండా చేశారని విమర్శించారుఈ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు,కోశాధికారి యండి పాషా, జిల్లా ఉపాధ్యక్షులు దోనూరి నర్సిరెడ్డి,మాయ కృష్ణ,సుబ్బూరు సత్యనారాయణ,నకిరేకంటి రాము,జిల్లా సహాయ కార్యదర్శులు గొరిగే సోములు,తుర్కపల్లి సురేందర్,సిలువేరు రమాకుమారి,ఫైళ్ళ గణపతి రెడ్డి,పొట్ట యాదమ్మ, చెక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు

# దివిస్ కంపెనీ ఉద్యోగి అదృశ్యం



చౌటుప్పల్,నవంబర్24 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దివిస్ ఫార్మా కంపెనీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాలూరు కు చెందిన బుద్దెపు ఏడుకొండలు గుప్తా(29) అను అతను గత 6 సంవత్సరాల క్రితం వచ్చి,దివిస్ కంపెనీలో సూపర్వైజర్ గా పని చేస్తూ అక్కడే హాస్టల్ లో ఉంటున్నాడు.తేదీ 9.10.2025 వరకు అతని తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడినాడు.ఆ తర్వాత రోజు నుండి ఫోన్ కలవడం లేదు.ఈ విషయంపై అతనీ తల్లిదండ్రులు దివిస్ కంపెనీకి వచ్చి అడగగా అతడు 05.10.2025 నాడే ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయినట్లు వాళ్లు తెలిపారు.నవంబర్24 సోమవారం రోజున అతడి తల్లి రమణమ్మ ఫిర్యాదు మేరకు చౌటుప్పల్ ఎస్సై నర్సిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అయ్యప్ప ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**
**-ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నిర్వహించిన అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న మంత్రి**

యాదగిరిగుట్ట,నవంబర్24(నిజంచెపుతాం)ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నివాసంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప నామస్మరణతో పడి పూజ కార్యక్రమం ఆద్యంతం ప్రతి ఒక్కరిని భక్తి పారవశ్యంలో మునిగేలా చేసింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో,పలువురు నాయకులతో కల్సి దర్శించుకున్నారు. మంత్రికి వేద పండితులు ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.నాకు అయ్యప్ప స్వామి అంటే అత్యంత ఇష్టం. ఇంత మంది అయ్యప్ప భక్తులను చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉన్నది. మంచి ఆధ్యాత్మిక భావన కలుగుతుంది. అయ్యప్ప దీక్ష మనిషిలో గొప్ప పరివర్తన తీసుకు వస్తుంది.ఈర్ష్యా, ద్వేషాలు,దురలవాట్లు తగ్గి సమాజం పట్ల కరుణ గుణం కలుగుతుంది.భగవంతుడు కూడా చెప్పేది సాటి మనిషిని ప్రేమించమనే కదా.41రోజుల మండల కఠిన దీక్షలో సాక్షాత్తు అయ్యప్పను మీలో చూస్తాం. చన్నీటి స్నానం,ఒక్క పూట భోజనం,కటిక నేల మీద నిద్ర అయ్యప్ప దీక్షలో కఠిన నియమాలు. వాటిని పాటిస్తూ మండల కాలంలో గొప్ప మార్పు దీక్ష పరుల్లో కల్గుతుంది. అయ్యప్ప స్వామి దయతో రైతులు పాడి, పంటలతో,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్న. ఇంత మంచి ఆధ్యాత్మిక వాతావరణంలో పడి పూజ కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు మంత్రి కోమటిరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీఎగ్గే మల్లేశం, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు క్యామ మల్లేశం,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,డీసీసీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



వలిగొండ నవంబర్ 24 (నిజం చెపుతాం) మండల పరిధిలోని అరూరు గ్రామం ముఖ్యమంత్రి సహాయని నిధి నుండి భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఆవుల శివకుమార్ కు రూ. 33,000 వేలు మంజూరు కాగా అట్టి చెక్కును జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి చేతుల మీదుగా సోమవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ, అరూరు రజక సంఘం అధ్యక్షులు వెలిమినేటి సంతోష్ కుమార్, హై స్కూల్ మాజీ చైర్మన్ జినుకల మల్లేశం, ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య, జిల్లా యువజన నాయకులు కొయ్యగూర మధు, మహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణలో పలు హాస్పిటల ల తనిఖీ





**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. రవి రాథోడ్**

మహబూబాబాద్, 24,నవంబర్, టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)వైద్య ఆరోగ్య శాఖ బృందం సోమవారం ప్రైవేట్ వైద్య సంస్థలపై విస్తృత తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా వెన్నెలా హాస్పిటల్, అమృత హాస్పిటల్ (మహబూబాబాద్) మరియు అర్జున్ డయాగ్నొస్టిక్ సెంటర్ (బయ్యారం)లను పరిశీలించారుతనిఖీల సందర్భంగా ఆస్పత్రుల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రెగ్యులేషన్ %డ% రిజిస్ట్రేషన్) యాక్ట్ %-% 2010 అమలు పరిస్థితిని వివరంగా పరిశీలించగా, యాక్ట్‌లో పేర్కొన్న కనిష్ట ప్రమాణాలు, నమోదు, సిబ్బంది అర్హతలు, రోగి రికార్డుల నిర్వహణ, పరికరాల ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ఆసుపత్రి నిర్వాహకులకు స్పష్టమైన సూచనలు జారీ చేయబడాయి ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహకులకు కఠినంగా హెచ్చరిస్తూ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్ 2010 ను తప్పనిసరిగా అమలు చేయాలి రోగి భద్రత, సేవల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉ ఒడకూడదు కనిష్ట ప్రమాణాలు పాటించనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని అని స్పష్టం చేశారు జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిపీజెఏ) నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: నవంబర్ 24(నిజం చెపుతాం)తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిపీజెఏ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు జి.భాస్కర్ సోమవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా నూతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు.యాదాద్రి భువనగిరి జిల్లా టీపీజెఏ నూతన కమిటీ ఎన్నిక-2025 గంధమల్ల రాజు,జిల్లా అధ్యక్షుడు ఆంధ్రజ్యోతి,కృపానగర%శీ% ఫణిదర్,ఉపాధ్యక్షులువార్త,గుజ్జ నరేష్,నమస్తే తెలంగాణఉపాధ్యక్షులు దేశ్ పాండే నరసింహ,ప్రెస్ ప్రధాన కార్యదర్శి మోగిలిపాక కనక రాజు,ప్రెస్ మీడియాకోశాధికారి కర్రె గణేష్,సహాయ కార్యదర్శి,కృపా నగర%శీ% అభిషేక్ఆంధ్రప్రభ ప్రచార కార్యదర్శిగా సభ్యులుగా ఎన్నికైనట్లు తెలిపారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

**- పాల్గొన్న ఓ బి సి మండల అధ్యక్షులు గణం అంజయ్య**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 24,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంకొత్తగూడెం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ పథకమైన ఇందిరమ్మ చీరలను ప్రతి మహిళకు అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గూదె మల్లేష్ యాదవ్,బాలగోని పద్మయ్య గౌడ్,రాచకొండ శ్రీనివాస్,బాలగోని మల్లేష్ గౌడ్,మండల సిసి సత్యనారాయణ,సిపిఎం సీనియర్ నాయకులు కొమ్ము మల్లేష్,బి బి కే లు పాక సత్తమ్మ,కోడూరి లింగమ్మ,మహిళా సంఘం అధ్యక్షులు, మహిళలు,తదితరులు,పాల్గొన్నారు

# జీవో 46 తో మరో మోసానికి పాల్పడిన కాంగ్రెస్ బీసీ సమాజ్ చాయ్ పే చర్చ లో మోడల శ్రీనివాస్ సాగర్




జడ్చర్ల నవంబర్ 24, (నిజం చెపుతాం) బీసీలను రాజకీయంగా అనగదొక్కేందుకు ప్రభుత్వం జీవో 46 ను తీసుకొచ్చి మరో మోసానికి తెరలేపిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు..మదనాపురం మండల కేంద్రంలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ బీసీలను నమ్మించి మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదన్నారు.. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగబద్ధత కల్పించే విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానితో భేటీ కావాలన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగాన్ని సవరించే విషయమై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని సూచించారు.ప్రధాని సమయం ఇవ్వకపోతే ఇండియా కూటమి తరపున పార్లమెంట్ సమావేశాలను స్తంభింపచేసి కేంద్రంపై పోరాటానికి కార్యాచరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ఏమి అడ్డంకులు ఉన్నాయని ప్రశ్నిస్తూ చిత్తశుద్ధితో ముందుకెళ్తే అన్ని సాధ్యమైతాయని అన్నారు..42 శాతం రిజర్వేషన్లు సాధించేంతా వరకు బీసీ ఉద్యమాన్ని ఆపే ప్రసక్తి లేదని శ్రీనివాస్ సాగర్ చెప్పారు. కామారెడ్డి డిక్లరేషన్‌కు కట్టుబడి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, దయానంద్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ జి.రాములు యాదవ్, బీసీ సమాజ్ భూత్పూర్ మండల కన్వీనర్ఆంజనేయులు,గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర్ ముదిరాజ్, విజయ్ కుమార్ రజక, రామకృష్ణ యాదవ్, శివ శంకర్ యాదవ్, సోమశేఖర్ ముదిరాజ్, వినోద్, బలేమియా,అభి రవికుమార్, దాసరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ చీరలు తెలంగాణలోని ప్రతి మహిళకు అందజేస్తాం

**- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్**



గూడూరు ప్రతినిధి నవంబర్ 24 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ గారు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది.ఇందిరమ్మ చీరలను అందుకుంటున్న అక్కా చెల్లెల్లకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర మహిళలందరికి ఒక అన్నగా మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మన కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచుతున్నాడన్నారు. మీకు ఇచ్చే నాణ్యమైన చీరలతో మాకు గౌరవం పెరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని విమర్శించారు. కాని మన సీఎం మాత్రం అలాంటి చీరలను కాకుండా మంచి నాణ్యమైన చీరలనే ఇస్తున్నాడన్నారు.మహిళలపై నిజమైన ప్రేమ ఎవరికి ఉన్నదో మీరే గుర్తెరగాలని హితవు పలికారు.ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారుఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మదాసి కురువలకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలి

**- మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురువ సంకేండ్ల విష్ణు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 24 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో నేడు తెలంగాణ మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు మదాసి కురువలు కలెక్టరేట్ కార్యాలయాలన్ని ముట్టడించారు.జిల్లా కేంద్రంలోని అంబేత్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాలులు అర్పించి కలెక్టరేట్ కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా మదాసి కురువల సమక్షంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన అనంతరం తెలంగాణ మదాసి కురువ మదాసి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కురువ సంకేండ్ల విష్ణు మాట్లాడుతూ మదాసి కురువ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు బేషరతుగా జారీ చేయాలని డిమాండ్ చేశారు.పేరుకే ప్రజా ప్రభుత్వం చేసేది నిరంకుశత్వం అని విమర్శించారు. సుమారు 200 కోట్ల రూపాయలు వెచ్చించి కుల గణన చేపట్టిన ప్రభుత్వం మదాసి కురువ కుల జనాభా బహిర్గతం చేయకూడదనే దురుద్దేశంతో కులాల వారిగా జనాభా లెక్కలు సైతం ప్రకటించకుండా పబ్లిక్ డొమైన్ లో పెట్టలేదంటే ప్రభుత్వం మదాసి కురవలకు ఎంత అన్యాయం చేస్తుందో అర్థమవుతుంది.ఎస్సీ రిజర్వేషన్లు 2011జనాభా లెక్కల ప్రకారం, బిసి రిజర్వేషన్లు కులగణన ప్రకారం అని ద్వంద్వ వైకరి కూడా కేవలం మదాసి కురువల హక్కులను కాలరాయాలనే ఉద్దేశమే అని విమర్శించారు. ఇలాగే రెవెన్యూ అధికారులు మొండి వైకరితో వ్యవహరిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభుత్వానికి మదాసి కురువల రుచి చూయిస్తామని హెచ్చరించారు.ఇదే నాగర్ కర్నూల్ జిల్లా లోని కొల్లాపూర్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదాసి కురువ కులస్తులకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకొని మాకు కులపత్రాలు ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశించాలు ఇవ్వాలని కురువ సంకేండ్ల విష్ణు డిమాండ్ చేశారు. మా సమస్య పరిష్కరించకపోతే అవసరమైతే పూర్తిగా స్థానిక సంస్థల ఎన్నికలను బహిస్కరించి గ్రామ గ్రామాన ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాలను డబ్ల్యూ పి35188 ఆఫ్ 2023 జడ్జ్ మెంట్ ప్రకారం కురువ/మదారి కురువ కులజులందరికీ కులపత్రాలు జారీ చేయాలి.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు డా. కురువ సంకేండ్ల విష్ణు తో పాటు జిల్లా ప్రదాన కార్యదర్శి డాక్టర్ ఆంజనేయులు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఒరే నాగమల్లయ్య వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు తిరుపతయ్య, రాష్ట్ర కమిటీ మెంబర్ బేన్నీ వెంకటేష్, పానుగల్ మండల అధ్యక్షులు శకిని బీరయ్య మరియు వనపర్తి జిల్లా మాదాసి కురువ సభ్యులు మాసయ్య, శ్రీశైలం, మల్లికార్జున్ ,కృష్ణ, సంకేండ్ల పరశురాములు ,బీరయ్య, గోపాలస్వామి, రామకృష్ణ ,కత్తి బాలస్వామి ,వెంకటేష్ ఇతరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

**- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 24 (నిజం చెపుతాం)జడ్చర్ల నియోజకవర్గంలోమహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం.జడ్చర్లలో స్వయం సహాయక సంఘాల మహిళలకు యూనిఫామ్ చీరలు పంపిణీ,లబ్ధిదారులకు 112 కళ్యాణ లక్ష్మి%-%షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి.జడ్చర్ల మండలంలోని మహిళా సమైక్య కార్యాలయంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న యూనిఫామ్ చీరల పంపిణీ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు చీరలను అందజేశారు.తరువాత మండలంలోని లబ్ధిదారుల కుటుంబాలకు 112 కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకాల ఉద్దేశ్యమని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.

# జీతాల కోసం అప్పులు.. ఆర్థిక సంక్షోభంలో సింగరేణి!

ఒకప్పుడు నల్ల బంగారంతో లాభాల బాటలో పయనించిన సింగరేణి సంస్థ, నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. సంస్థలో పనిచేస్తున్న 40,716 మంది ఉద్యోగులకు నెలనెలా జీతాలు చెల్లించడానికి బ్యాంకు నుంచి ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ) పద్ధతిలో అప్పులు చేయాల్సిన దుస్థితి కూడా ఏర్పడింది. తెలంగాణ విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.తెలంగాణ జెన్‌కో, డిస్కంలు సింగరేణి నుంచి కొనుగోలు చేస్తున్న బొగ్గు, విద్యుత్‌కు సంబంధించి సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. దీంతో బకాయిల మొత్తం ఏకంగా రూ.29 వేల కోట్లకు చేరింది.

# వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డి. సునిత






**-మహిళలు, పిల్లల రక్షణ- ఆధునిక పోలీసింగ్ ప్రధాన ప్రాధాన్యం**
**- డ్రగ్స్ రహిత వనపర్తికై ప్రత్యేక కార్యాచరణ పథకం**
**- నేరాలు, అవినీతి, అనైతిక కార్యకలాపాలపై కఠిన చర్యలు**
**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి**
**- ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 24 (నిజం చెపుతాం)సోమవారం రోజు వనపర్తి జిల్లా నూతన ఎస్పీగా శ్రీమతి డి. సునిత, ఐపీఎస్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మధ్యాహ్నం ముందుగా వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నూతన ఎస్పీ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి. కార్యాలయంలో పదవీ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు మరింత చేరువగా ఉండే పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తానని తెలిపారు. పారదర్శక పాలన, సమర్థమైన నేర నివారణ, సాంకేతిక ఆధారిత సమాచార వ్యవస్థలతో పోలీసు విభాగాన్ని బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.ప్రజలకు స్పష్టమైన న్యాయం, వేగవంతమైన సేవ, భద్రతాభావం కల్పించడం పోలీసుశాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్ మాఫియా, చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అవినీతి, అసాంఘిక ప్రవర్తనపై రాజీ లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.వనపర్తి ప్రజల గౌరవం, భద్రత, ప్రశాంతత మా మొదటి ప్రాధాన్యం. మహిళలు, పిల్లలు భయం లేకుండా జీవించే వాతావరణం కల్పించడం పోలీసు శాఖ బాధ్యత. చట్టం ముందు అందరూ సమానమే. ప్రజల నమ్మకం పెరిగితేనే సమర్థ, ప్రభావవంతమైన పోలీసింగ్ సాధ్యం" అని తెలిపారు.ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలు, ప్రమోషన్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఇటువంటి ప్లాట్‌ఫామ్‌లకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. డ్రంక్ డ్రైవింగ్, ఓవర్‌స్పీడింగ్‌పై జీరో టోలరెన్స్ అమలు చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి అని స్పష్టం చేశారు.వనపర్తి జిల్లాను రాష్ట్రంలో భద్రతా పరంగా ఒక ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడం లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులు నూతన ఎస్పీ ని మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మైనర్లు వాహనాలు నడపరాదు





**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 24 (నిజం చెపుతాం)మైనర్లు వాహనాలు నడపరాదు అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికలు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. మరియు బాల్య వివాహాల నిషేధ చట్టం ప్రకారం మైనర్ల వివాహాలకు సహకరించిన ప్రతి ఒక్కరు కూడా చట్టప్రకారంగా శిక్ష అర్హులు అవుతారని తెలియజేశారు. అదేవిధంగా ఫోక్సో చట్టం గురించి వివరిస్తూ ఫోక్సో జెండర్ న్యూట్రల్ యాక్ట్ కాబట్టి మైనర్ బాల బాలికలపై లైంగిక వేధింపులు చేసిన వ్యక్తులు ఫోక్సో చట్ట ప్రకారం శిక్షఅర్హులు అవుతారని తెలియజేశారు.మరియు విద్యార్థులు వినోదం, సందేశాత్మకమైన, నీతి కథలు వంటి పుస్తకాలను చదవడం వలన సమయస్ఫూర్తి పెరుగుతుందని తెలియజేశారు. మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ రఘు, శ్రీదేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మండలంలో బిజెపి పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుంటుంది



**- గంగిడి మనోహర్ రెడ్డి**

చౌటుప్పల్,నవంబర్24(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని శుభం గార్డెన్ లో సోమవారం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా చౌటుప్పల్ మండలం సమావేశం కైరంకొండ అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డా.గంగిడి మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రేపు జరిగే స్థానిక సంస్థ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామపంచాయతీలలో సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లుగా పోటీ చేసి మెజారిటీ గ్రామ పంచాయతీ లను బీజేపీ కైవసం చేసుకుంటున్నదని ధీమా వ్యక్తం చేశారు.రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని,ఆరు గ్యారంటీలు 420 అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు.భారతీయ జనతా పార్టీ నాయకులకు ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ ఎన్నికలలో కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి విజయం దిశగా పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల బిక్షం గౌడ్,శాగ చంద్రశేఖర్ రెడ్డి,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,గుజ్జుల సురేందర్ రెడ్డి,పాలకూర్ల జంగయ్య గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్,బత్తుల జంగయ్య గౌడ్,రమణగోని శంకర్,యాస అశోక్ రెడ్డి,కాయితీ రమేష్ గౌడ్ , దుర్క కృష్ణ,పుట్టపర్తిని బాలరత్నం,పన్నాల శ్రీనివాసరెడ్డి,పులిగిల్ల శ్రీనివాస్ చారి,సిహెచ్.ఎల్లేష్,దిండు భాస్కర్,కొయ్యడ స్వామి, మహేందర్ రెడ్డి,తడక శ్రీనివాస్,అంజయ్య, నరసింహ,మల్లేశం,సంజీవ,రఘురాం,నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- లింగపూర్ రహదారికి రోడ్డుకు మహర్దశ**

నేరడిగొండ /గుడిహత్నూర్ నవంబర్ 24(నిజం న్యూస్, ప్రతినిధి) గుడిహత్నూర్ మండలంలోని లింగపూర్ గ్రామ చిరకాల వాంఛ అయిన గుడిహత్నూర్ నుంచి లింగపూర్ బిటి రోడ్డు నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో రూ. 3 కోట్ల 55 లక్షలు మంజూరు చేయించి ఈరోజు వారి కళను సాకారం చేసి భూమి పూజ చేసి పనులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. రోడ్డు మంజూరు చేసి పనులను ప్రారంభించినందుకు రత్న సాన్వి సొసైటీ ద్వారా ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని విడతల వారీగా గ్రామాల అభివృద్ధి చేపడతానని అన్నారు.



# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి జూపల్లి - ఎమ్మెల్యే అనిల్ జాదవ్ - ఎంపీ నగేష్

నేరడిగొండ / బోథ్ నవంబర్ 24 (నిజం న్యూస్, ప్రతినిధి ):బోథ్ మండల కేంద్రంలోని పరిచయ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కులు మరియు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారు మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు చెందిన 221 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మంత్రి జూపల్లి కృష్ణారావు కి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా బోథ్ రెవెన్యూ డివిజన్ మరియు ఫైర్ స్టేషన్, డిఎస్పీ కార్యాలయం, రోడ్లు మంజూరు చేయాలని కోరారు.





# అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా!!

జన్నారం,నవంబర్ 24,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండలంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య డిమాండ్ చేశారు.అనంతరం జన్నారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఇల్లు లేనినిరుప్రజలతో ధర్నా నిర్వహించి తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్నారం మండలంలోని గాంధీ నగర్ సమీపంలో గల 72,73,74 గల సర్వే నంబర్ గల మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎనుముల నర్సయ్య,బోద కిషన్,రాజమౌళి,కొమరం భీం ఆసిఫాబాద్ గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు కుటికెల శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- లింగపూర్ రహదారికి రోడ్డుకు మహర్దశ**

నేరడిగొండ /గుడిహత్నూర్ నవంబర్ 24(నిజం న్యూస్, ప్రతినిధి) గుడిహత్నూర్ మండలంలోని లింగపూర్ గ్రామ చిరకాల వాంఛ అయిన గుడిహత్నూర్ నుంచి లింగపూర్ బిటి రోడ్డు నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో రూ. 3 కోట్ల 55 లక్షలు మంజూరు చేయించి ఈరోజు వారి కళను సాకారం చేసి భూమి పూజ చేసి పనులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. రోడ్డు మంజూరు చేసి పనులను ప్రారంభించినందుకు రత్న సాన్వి సొసైటీ ద్వారా ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని విడతల వారీగా గ్రామాల అభివృద్ధి చేపడతానని అన్నారు.



# బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- లింగపూర్ రహదారికి రోడ్డుకు మహర్దశ**

నేరడిగొండ /గుడిహత్నూర్ నవంబర్ 24(నిజం న్యూస్, ప్రతినిధి) గుడిహత్నూర్ మండలంలోని లింగపూర్ గ్రామ చిరకాల వాంఛ అయిన గుడిహత్నూర్ నుంచి లింగపూర్ బిటి రోడ్డు నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో రూ. 3 కోట్ల 55 లక్షలు మంజూరు చేయించి ఈరోజు వారి కళను సాకారం చేసి భూమి పూజ చేసి పనులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ని గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. రోడ్డు మంజూరు చేసి పనులను ప్రారంభించినందుకు రత్న సాన్వి సొసైటీ ద్వారా ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని విడతల వారీగా గ్రామాల అభివృద్ధి చేపడతానని అన్నారు.



# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి

తలమడుగు నవంబర్ 24( నిజం చెపుతాం ప్రతినిధి): ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీర లను సోమవారం తలమడుగు మండల కేంద్రం లోని వసుంధర మండల సమాఖ్య కార్యాలయం లో నిర్వహించారు రాష్ట్రము లోని స్వయం సహాయక సంఘాల్లో గల మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరున ప్రభుత్వం ఉచితంగరా చీరలను పంపిణి చేస్తుందని మండలం లోని 773 స్వయం సహాయక సంఘాల లోని 8300 మహిళలకు పంపిణి చెయ్యడం ప్రారంభించడం జరిగింది అని అధికారులు తెలిపారు

**మహిళలందరికి చీరలను అందించాలి..**

సునీత రెడ్డి. బారస పార్టీ నాయకురాలురాష్ట్రము లో గల మహిళలందరికి ఎటువంటి షరతులు లేకుండా అందరికి పంపిణి చెయ్యాలని బారస పార్టీ మహిళా నాయకురాలు కాటిపెల్లి సునీత డిమాండ్ చేశారు కెసిఆర్ హయం లో ప్రతి ఆడబిడ్డలకు దసరా కానుకగా బతుకమ్మ చీరలను అందించడం జరిగింది అని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేవలం కొంతమంది మహిళలకు ఇచ్చి మిగతా మహిళలను అగౌరవ పరుస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్రము ప్రభుత్వం తమ ఆలోచన ను వెనక్కి తీసుకోని మహిళలందరికి పంపిణి చెయ్యాలని వారు కోరారు



# గంజాయి మత్తులో యువత చిత్తు!!

జన్నారం,నవంబర్ 24,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారంమండలంలో మారక ద్రవ్యాల వ్యసనాలు,ముఖ్యంగా గంజాయి వాడకం విపరీతంగా పెరిగిపోతున్నా,దీనిపై స్థానిక అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో పూర్తిగా విఫలమైనారని జన్నారం మండల ప్రజలు,తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో ఎక్కడా కూడా యువతకు,విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు జరగడం లేదని వారు ఆరోపిస్తున్నారు.పాఠశాలలు,హాస్టల్స్‌కు వెళ్లని అధికారులు చెడు వ్యసనాలకు బానిసలవుతున్న తమ పిల్లలు తాము చెబితే వినడం లేదని,పోలీస్ అధికారులు పాఠశాలలు,హాస్టల్స్‌కు వెళ్లి అవగాహన కల్పిస్తేనే మార్పు వస్తుందని గ్రామపెద్దలు,తల్లిదండ్రులు వాపోతున్నారు.అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని,యువత భవిష్యత్తును పట్టించుకోవడం లేదని వారు ఆవేదన చెందుతున్నారు.రోడ్లపై 'నంబర్ ప్లేట్' లేని ప్రమాదాలు!యువత దారితప్పడానికి తోడు,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు కూడా మండలంలో పెరిగిపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.టూ వీలర్,త్రీ వీలర్,ఫోర్ వీలర్ వాహనాలలో దాదాపు దేనికీ సరైన నంబర్ ప్లేట్లు లేవని వారు ఆరోపించారు.




ప్రమాదాల సమయంలో గుర్తింపు కష్టమే:నంబర్ ప్లేట్లు లేకపోవడం వల్ల ప్రమాదాలు లేదా నేరాలు జరిగినప్పుడు ఆ వాహనాలను గుర్తించడం అసాధ్యమని,దీనివల్ల శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొన్ని వాహనాలకు తప్పుడు నంబర్ ప్లేట్లు,లేదా ఒక వాహనం నంబర్ మరొక వాహనంపై ఉండడం వంటి అక్రమాలు జరుగుతున్నా,అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు.గ్రామపెద్దలు,నాయకులు మరియు ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని,అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,అలాగే మోటారు వాహన చట్టాలను కఠినంగా అమలు చేయాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.

# జన్నారంలో డ్వాక్రా మహిళలకు ఇందిరా శక్తి చీరల పంపిణీ!!

జన్నారం,నవంబర్ 24,(నిజం చెపుతాం న్యూస్) జన్నారం మండల కేంద్రంలోని జన్నారం గ్రామ పంచాయతీలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ శక్తి చీరలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతన్న కానుకగా డ్వాక్రా మహిళలకు పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు చేయడం జరిగింది. రామన్న రోజుల్లో కాంగ్రెస్ మహిళలకు అన్ని రంగాల్లో ఈ కార్యక్రమంలో జన్నారం మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రియాజుద్దీన్, మాజీ సర్పంచ్ నందు నాయక్,ప్యాక్స్ డైరెక్టర్ ఎల్ల లావణ్య,యూత్ కాంగ్రెస్ నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ అజారుద్దీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు కట్టెకోల మహేష్,జిలకర గంగన్న,పాపా గౌడ్, సిసి మహేందర్,ప్రకాష్, శిరీష, డ్వాక్రా గ్రూప్ మహిళలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.




# నాగన్నపేట మహాలక్ష్మి వాడలో వీర హనుమాన్ ఆలయ భూమిపూజ








నవంబర్ 24 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) మహాలక్ష్మి వాడలో వీర హనుమాన్ ఆలయ నిర్మాణానికి సంబంధించిన భూమిపూజ ఈరోజు సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించారు. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకువచ్చారు.త్వరలో ఆలయ నిర్మాణాన్ని బృహత్తరంగా ప్రారంభించేలా వేదోక్త విధానాల ప్రకారం కార్యాచరణ సిద్ధమవుతోంది. ఆలయం పూర్తయిన తర్వాత భక్తుల కోరికలకు తీర్చిదిద్దే దైవసన్నిధిగా హనుమంతుని దర్శనం అందుబాటులోకి రానుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.స్థానికుల సహకారం, ఆధ్యాత్మిక ఆలోచనలు ఆలయ నిర్మాణానికి బలంగా నిలుస్తాయని వారు అభిలషించారు.మహాలక్ష్మి వాడ డబుల్ బెడ్ రూమ్ కమిటీ వాసులుఅధ్యక్షులు: దేవరశెట్టి గణేష్, పులివెలి కేశవ్డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు: శనిగారపు రవిఉపాధ్యక్షులు: కొండాజీ, ప్రశాంత్రప్రధాన కార్యదర్శి: రాథోడ్ సంతోష్ క్యాషియర్: ఠాగూర్ నవీన్మక్తాల సత్యనారాయణ, వెంగళం వేణుగోపాల చారి, రాజులదేవి కిషన్, టాక్ కిరణ్, మొగిలి శ్రీనివాస్, సందన్కర్ విజయ్

# గండి పోచమ్మ సమీపంలో ప్రమాదకరంగ భారీ వృక్షాలు


జన్నారం,నవంబర్ 24,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం నుండి అదిలాబాద్ వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం ప్రయాణికులకు గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. ముఖ్యంగా గండి మైసమ్మ దేవాలయం సమీపంలో, రహదారికి ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు కొన్ని పూర్తిగా రోడ్డుపైకి వంగిపోయి అత్యంత ప్రమాదకరంగా మారాయి. ఈ దారి వెంట ప్రయాణించే వాహనదారులు, పాదచారులు 'ఏ చెట్టు ఎప్పుడు తమపై పడుతుందో' అనే భయంతో బిక్కుబిక్కుమంటూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు.వంగిన చెట్లతో పెరుగుతున్న ప్రమాద భయం ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యం ప్రకారం,ఈ మార్గంలో కనీసం మూడు నుండి నాలుగు చోట్ల చెట్లు ప్రధాన రహదారిపైకి పూర్తిగా వంగి ఉన్నాయి.ఇవి ఏ క్షణమైనా నేలకూలే ప్రమాదం ఉంది.భారీ వాహనాలు లేదా అధిక వేగంతో వెళ్లే వాహనాలకు ఇవి తీవ్ర అడ్డంకిగా మారడమే కాకుండా,చిన్నపాటి గాలులు లేదా వర్షం వచ్చినా కూలిపోయే పరిస్థితి నెలకొంది.నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో చెట్లు కూలితే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు



ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం వారాలుగా ఈ పరిస్థితి నెలకొన్నప్పటికీ,సంబంధిత అధికారులు ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.రహదారుల నిర్వహణ బాధ్యత వహించే ఆర్.అండ్.బి,అటవీ శాఖ అధికారులు ఈ ప్రమాదకరమైన వృక్షాలను వెంటనే గుర్తించి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు."మా ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణించాల్సి వస్తోంది.అధికారులు స్పందించకపోతే ఎవరికైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? తక్షణమే ఈ వంగిన చెట్లను తొలగించి,రోడ్డును సురక్షితంగా మార్చాలని,భారీ వాహనాలకు కూడా చాలా ప్రమాదంగా మారింది.వాహనాలు వెళుతున్న క్రమంలో ఆ యొక్క చెట్టు వద్ద రెండు వాహనాలు వచ్చినట్టయితే ఏదో ఒక వాహనానికి మాత్రం ప్రమాదం తప్పనిసరిగా అవుతుంది అని ప్రజలు పేర్కొన్నారు.దినసరి ప్రయాణికులు డిమాండ్ చేశారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని,అధికారులు వెంటనే రోడ్డుపైకి వంగిన ఈ ప్రమాదకరమైన వృక్షాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి,ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# ఫ్రీ ఫైర్ ఐడి పేరుతో మోసం సైబర్ మోసగాళ్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల విన్నపం

నవంబర్ 24 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) బోయవాడకు చెందిన గిరిగురం కుమార్ అనే వ్యక్తి ఫ్రీ ఫైర్ గేమ్ ఐడి విక్రయం పేరుతో ఒక దుండగుడు తీవ్రంగా మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. "మిడిల్ క్లాస్ గేమర్" అనే యూట్యూబ్ ఛానల్ నుండి తప్పుడు సమాచారం చూసిన కుమార్, చూపించిన నంబర్‌కి కాల్ చేయగా దుండగుడు వాట్సాప్ ద్వారా చాట్ మొదలుపెట్టి ఐడి అమ్మకానికి ముందుగా డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేశాడు.దీనితో కుమార్ ఆ నమ్మకంతో ఫోన్‌పే మరియు పేటీఎం ద్వారా పలుమార్లు డబ్బులు పంపాడుమొదట 3000 రూపాయలు, తరువాత 1000 రూపాయలు, మరలా 3000 రూపాయలు. మొత్తం మొత్తాన్ని పేటీఎం నంబర్ 8688611160 కి వేయించాడు. పేటీఎం వివరాల ప్రకారం ఆ నంబర్ భూనోత్ నవీన్ పేరిట నమోదు అయ్యి ఉన్నట్లు తెలిసింది.డబ్బులు అందుకున్న తర్వాత దుండగుడు ఫోన్‌కి స్పందించకుండా, వాట్సాప్‌లో కూడా బ్లాక్ చేసి ఎటువంటి నంబర్తో కాల్ చేసిన ఆన్సర్ లేదు. ఈ ఘటన 20 నవంబర్ 2025 న జరిగింది.ఇలాంటి ఆన్‌లైన్ గేమింగ్ మోసాలు యూత్ మరియు చిన్నపిల్లలను లక్ష్యంగా చేసుకుంటూ పెరుగుతున్నాయి. దీనిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత వ్యక్తి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



# ప్రయోగశాలలతో ప్రభుత్వ పాఠశాలల్లో సాంకేతిక విద్య బలోపేతం -మంత్రి జూపల్లి





నవంబర్ 24 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం:సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడు గ్రామంలోని బాలికల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల%-%కళాశాలలో రూ.13.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ప్రయోగశాల పరికరాలను పరిశీలించిన మంత్రి మాట్లాడుతూ,ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సైన్సు పట్ల అవగాహన, సాంకేతిక నైపుణ్యాలను పెంచేందుకు ఇలాంటి ల్యాబ్‌లు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు సమానంగా, ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఉత్తమమైన ప్రయోగాత్మక విద్య అందించాలని ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయులు ల్యాబ్‌ను ప్రతిరోజు బోధనలో భాగం చేసి, విద్యార్థుల్లో విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తిని పెంచాలని సూచించారు.విద్యార్థులతో మాట్లాడిన మంత్రి, ల్యాబ్‌లో అందుబాటులో ఉన్న పరికరాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని, అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు, నాణ్యమైన బోధనపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.విద్యార్థుల్లో నూతన ఆలోచనలకు వేదిక %-% కలెక్టర్ అభిలాష అభినవ్జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, సైన్సు పట్ల విద్యార్థుల్లో కొత్త విషయాలు నేర్చుకోవాలన్న తపన పెంచేందుకు విజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ ల్యాబ్‌ల వల్ల విద్యార్థులు విషయాలను చూచి%-%అర్థం చేసుకునే అవకాశం పెరుగుతుందని వివరించారు.అదే కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కోసం రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన మౌలిక వసతుల పనులను ప్రారంభించారు.కార్యక్రమంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అధికారుల, ఉపాధ్యాయుల ఆతిథ్యంతో పాటు, ఎన్‌సిసి విద్యార్థులు బ్యాండ్‌తో ఘన స్వాగతం పలికారు. నిర్మల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమండ్ అలీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, డీఈవో భోజన్న, జెడ్పీ సీఈవో గోవింద్, ఎంపీడీవో సురేష్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి తీరుతాం



**- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో మచిలీపట్నంలో స్వాతంత్ర్య సమర యోధుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని నిర్మించి తీరుతాం అని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే అతి త్వరలోనే ఆ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.సోమవారం జిల్లా పరిషత్ సెంటర్ లో భోగరాజు పట్టాభి సీతారామయ్య 146 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఒక గొప్ప చరిత్ర కలిగిన వ్యక్తి పేరున నిర్మించే స్మారక భవనాన్ని,కేవలం రాజకీయ పరంగా అడ్డు కోవటం సిగ్గు చేటని విమర్శించారు.మచిలీపట్నంలో పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించేందుకు నేటి యూనియన్ బ్యాంక్ అధికారులు ముందుకు రావటం మన బందరు ప్రజల అదృష్టమని అన్నారు.కానీ స్థలాన్ని చూపించాల్సిన బాధ్యత నగర పాలక సంస్థ పై ఉందని అన్నారు.దురదృష్టం కొద్ది వైసిపి చేతిలో సంస్థ ఉండటంతో మాజీ మంత్రి పేర్ని నాని కౌన్సిల్ తీర్మానం జరగకుండా అడ్డుతగులుతున్నారని ఆరోపించారు.కావాలనే మంచి నిర్మాణాన్ని జరగకుండా వైసీపీ నాయకులు అడ్డు కంటున్నారని ధ్వజమెత్తారు.ఇది సిగ్గుచేటని,చరిత్ర ఎన్నడూ క్షమించదని స్పష్టం చేశారు.భోగరాజు పట్టాభి సీతారామయ్య రాజకీయ జీవితానికి నాంది పలికిన మచిలీపట్నంపై ఆయనకు ఎంతో మక్కువ అని,అందులో భాగానే ఇక్కడ ఆంధ్రా బ్యాంకు ను స్థాపించడం జరిగిందని అన్నారు.అటువంటి మహనీయుడి పేరట ఎన్ని అడ్డంకులు సృష్టించినా సరే పట్టాభి స్మారక భవనాన్ని నిర్మించి తీరుతాం అని తేల్చి చెప్పారు.తొలి తొలుత పట్టాభి సీతారామయ్య విగ్రహానికి మంత్రి కొల్లు రవీంద్ర పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు, టిడిపి నాయకులు మోటమర్రి బాబా ప్రసాద్, మొహమ్మద్ ఇలియాస్ పాషా,పి.వి. ఫణి కుమార్,గోపీచంద్, పలువురు కూటమి నేతలు, యూనియన్ బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్‌సీపీ చేసిన పనులకు కూటమి ప్రభుత్వం క్రెడిట్ చోరీ చేస్తోంది

**- ఏడాదిన్నర పాలనలో పేదలకు గజం స్థలం కూడా ఇవ్వలేదు**

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి**




అనపర్తి, నవంబర్ 24 (నిజం చెపుతాం న్యూస్):ఏడాదిన్నర పాలనలో పేదలకు గజం స్థలం కూడా ఇవ్వకుండా, పట్టుమని పది ఇళ్లకు కూడా అనుమతులు ఇవ్వని కూటమి ప్రభుత్వం ఇప్పుడేమో 3 లక్షల ఇళ్లు నిర్మించేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు చర్య అని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం చేసిన పనులను తామే చేసినట్టు చూపిస్తూ కూటమి ప్రభుత్వం నిస్సిగ్గుగా క్రెడిట్ చోరీ చేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. పేదలకు ఇళ్లు కట్టించేశామంటూ డప్పు కొట్టుకోవడం పూర్తిగా అబద్ధప్రచారమేనని మండిపడ్డారు.పేదలందరికీ పక్కా ఇళ్లు కల్పించాలనే లక్ష్యంతో వైయస్ జగన్ గారు అమలు చేసిన నవరత్నాలు%-%పేదలందరికీ ఇల్లు పథకం వివరాలను వెల్లడించిన మాజీ ఎమ్మెల్యే 71.8 వేల ఎకరాల్లో 31.19 లక్షల ఇళ్ల స్థలాలను మహిళల పేరిట ఉచితంగా పంపిణీ చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. వీటి మార్కెట్ విలువ రూ.1.15 లక్షల కోట్లకు పైమాటేనని సత్తిసూర్యనారాయణ రెడ్డి తెలిపారు.2019%-%24 మధ్య పేదల సొంతింటి కలను నెరవేర్చిన సందర్భాన్ని ఆయన ప్రస్తావించారు.అయితే 17 నెలల పాలనలో పేదలకు గజం స్థలం కూడా ఇవ్వకపోగా, గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను కూడా రద్దు చేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్ల చొప్పున పేదలకు పంపిణీ చేస్తామని టీడీపీ మేనిఫెస్టోలో చేసిన వాగ్దానం కూడా ఎక్కడా అమలు కాలేదని, కనీసం గజం స్థలం కూడా ఇవ్వలేని పరిస్థితి చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా నిదర్శిస్తోందని పేర్కొన్నారు.ఎన్నికల ముందు పేదలకు హామీలు ఇచ్చి మోసం చేయడమే కాకుండా, సీఎం పదవిలో ఉన్నప్పుడు కూడా దగా చేసి ప్రజలను నిరాశపరిచారని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.

# నాణ్యతతో ఆర్జీలు 462 పరిష్కరించాలి

**- కలెక్టర్ షణ్మోహన్.**

కాకినాడ, నవంబర్ 24 (నిజం ప్రతినిధి):అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరు శాతం నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, కేఆర్‌ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ.త్రినాథ్, డీపీవో వి.రవికుమార్ తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్.. అధికారులను ఆదేశించారు. వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని డీఆర్వో వెంకటరావు తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# హెచ్.ఆర్ పాలసీ, ఎంటీఎస్ కై కలెక్టరేట్ దగ్గర ఉద్యోగుల పోరాట దీక్ష





**- విద్యాశాఖలో సమగ్రశిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్**

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో )కాకినాడ, కలక్టరేట్ : ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ జిల్లా సమగ్రశిక్ష జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించచారు. అనంతరం డిఆర్వోకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా చైర్మన్ మాతా చంటిబాబు మాట్లాడుతూ, 21 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, ధరలు కనుగుణంగా వేతనాలు అన్ని కేటగిరీలుకు పెంచి, ఎంటిఎస్, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, పంజాబ్, కేరళ ప్రభుత్వాల మాదిరి ఆంధ్రాలో కూడా ఎస్.ఎస్.ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. గతంలో జోవో 3 ప్రకారం పీఆర్సీ ఆఖరి స్కెల్ వేతనాలు చెల్లించినట్లు ఇప్పటి పీఆర్సీ ప్రకారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా పథకానికి కేటాయించాల్సి 40% నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్ట్ టీమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్ గా మార్చి, ఇతర జిల్లాల్లో సీఆర్పీలను వందల కోలోమీటర్ల దూరప్రాంతాలకు బదిలిచేయడాన్ని ఆపాలని, లేని పక్షంలో విస్తృత పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. జాబ్ చార్ట్ ప్రకారం సాయంత్రం 5 దాటాక వేబినార్ల పేరుతో వేధించడం ఆపాలన్నారు.ఈ ధర్నాకు ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. రవి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్తిరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, కోశాధికారి మలకా రమణ, ఏపీఎంఎస్ఆర్యు నగర అధ్యక్షులు స్వామి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ మద్దతు తెలియజేశారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి నాగమణి, డేనియల్, సీఆర్పీ సంఘం రాష్ట్ర అధ్యక్షుకు రాంజీ, మీరా సాహెబ్, స్వర్ణ సుధ, ఆనంతలక్ష్మి, గంగాధర్, సాయి కిరణ్, డి.సత్యన్నారాయణ, బి.వెంకటేశ్వరరావు, పి.సునీత, ఎస్.విజయలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో నవంబర్ 24.. నిజం చెపుతాం న్యూస్... ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకులు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ లో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని మంత్రి సుభాష్ కు అర్జీలు సమర్పించారు. స్వీకరించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తాను అందుబాటులో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

**- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**




కాకినాడ, నవంబర్ 24 (నిజం ప్రతినిధి):కాకినాడ నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలికి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ చీడిలపోర నుండి అక్షర స్కూల్ మార్గంలో గోడారిగుంట వరకు ఉన్న రహదారికి ఇరువైపులా ప్రభుత్వ ఖాతాలో ఉన్న భూములను కొంత మంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గతంలో చీడిలపోర ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, సామాజిక భవనాలు, కుల సంఘాల భవనాల నిర్మాణాల కోసం కౌన్సిల్ తీర్మానాల ద్వారా సుమారు 20 ఎకరాలకు పైగా భూమి కేటాయించినట్లు గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో కొంత మంది వ్యక్తులు ఆ స్థలాల్లో అడ్డదారుల్లో భూములను పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ భూములను యథాతథంగా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి. చైర్మన్ బచ్చు శేఖర్, తుమ్మల రమేష్, మాజీ కార్పొరేటర్లు పలివెల రవి అనంత కుమార్, ఒమ్మి బాలాజీ, గుమ్మల్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# సమగ్రశిక్షా ఉద్యోగుల డిసెంబర్ 10 ఎస్పీడి ముట్టడి జయప్రదం చేయండి

**- హెచ్.ఆర్ పాలసీ, ఎంటీఎస్ కై ఉద్యోగుల పోరాట దీక్ష**

**- విద్యాశాఖలో సమగ్రశిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్**



కాకినాడ, నవంబర్ 24 (నిజం ప్రతినిధి): ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ జిల్లా సమగ్రశిక్ష జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి డిఆర్వోకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా చైర్మన్ మాతా చంటిబాబు మాట్లాడుతూ,21 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, ధరలు కనుగుణంగా వేతనాలు అన్ని కేటగిరీలుకు పెంచి, ఎంటిఎస్, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, పంజాబ్, కేరళ ప్రభుత్వాల మాదిరి ఆంధ్రాలో కూడా ఎస్.ఎస్.ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. గతంలో జోవో 3 ప్రకారం పీఆర్సీ ఆఖరి స్కెల్ వేతనాలు చెల్లించినట్లు ఇప్పటి పీఆర్సీ ప్రకారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా పథకానికి కేటాయించాల్సి 40% నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్ట్ టీమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్ గా మార్చి, ఇతర జిల్లాల్లో సీఆర్పీలను వందల కోలోమీటర్ల దూరప్రాంతాలకు బదిలిచేయడాన్ని ఆపాలని లేని పక్షంలో విస్తృత పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. జాబ్ చార్ట్ ప్రకారం సాయంత్రం 5 దాటాక వేబినార్ల పేరుతో వేధించడం ఆపాలన్నారు.ఈ ధర్నాకు ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. రవి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్తిరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, కోశాధికారి మలకా రమణ, ఏపీఎంఎస్ఆర్యు నగర అధ్యక్షులు స్వామి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ మద్దతు తెలియజేశారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి నాగమణి, డేనియల్, సీఆర్పీ సంఘం రాష్ట్ర అధ్యక్షుకు రాంజీ, మీరా సాహెబ్, స్వర్ణ సుధ, ఆనంతలక్ష్మి, గంగాధర్, సాయి కిరణ్, డి.సత్యన్నారాయణ, బి.వెంకటేశ్వరరావు, పి.సునీత, ఎస్.విజయలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మండపేట మాజీ చైర్మన్ చుండ్రు వరప్రసాద్ ఆకస్మిక మృతి

**- నేల కోరిగిన ఎమ్మెల్యే వేగుళ్ల కుడిభుజం....**

**- శోక సముద్రంలో మండపేట ప్రజలు...**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో) మండపేట: గుండెపోటుంతో ఆకస్మికంగా మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ మృతి చెందడంతో శోక సంద్రంలో మండపేట ప్రజలు ఉన్నారు.మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల కుడిభుజం నెలకొరిగింది. మండపేట పరిధిలో చుండ్రు వరప్రసాద్ బీద, బడుగు వర్గాల కోసం పాటుపడి, తన కంటూ చుట్టూ ప్రక్క మండలాలలో ఒక గుర్తింపుని తెచ్చుకొన్న వ్యక్తిగా స్థానిక మండపేట ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచి పోయారు.దాసిరెడ్డి వారి వీధిలో అభిమానుల సందర్శనార్థం వారి పార్థీవ దేహాన్ని ఉంచానున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఎవ్వరూ ఊహించిన ఘోరం జరిగిపోయిందని భవిష్యత్ రాజకీయ ఆశాకిరణం, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కుడి భుజం మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం ఎవ్వరికి మింగుడు పడని విషయం అని,ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో నొప్పికి గురైన ఆయనను హుటాహుటిన మండపేట బిక్కిన నర్సింగ్ హోమ్ కు తరలించామని,అప్పటికే సమస్య చాలా తీవ్రంగా ఉండటంతో అక్కడ నుండి అత్యవసరంగా రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రికి తరలించామని, ఆసుపత్రికి వెళ్ళేసరికే ఆయన మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధృవీకరించారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ ఘటన చాలా దురదృష్ట మని,మండపేట ప్రజలను ఒక్కసారిగా ఉలిక్కిపాటు కు గురి చేసిందనివారు తెలిపారు. ఆయన మృతి చెందడంతో కూటమి నేతలు తీరని శోక సంద్రంలో మునిగిపోయారు. అమెరికాలో ఉన్న ఆయన కుమారుడు రాజీవ్ కిరీటి ఇండియా కి రావాల్సి ఉంది. మంగళవారం ఉదయానికి ఆయన చేరుకుంటారని భావిస్తున్నారు. ఈ లోపు అభిమానుల సందర్శనార్థం ఆయన పార్థీవ దేహాన్ని దాసిరెడ్డి వారి వీధిలోని ఆయన నివాస గృహం వద్ద ఉంచారు. అర్ధరాత్రి సమయంలోనూ ఆయన అభిమానులు అధిక సంఖ్యలో ఇంటి వద్దకు చేరుకుని కన్నీరు మున్నీరు గా విలపిస్తున్నారు.

# బలభద్రపురంలో వారాహిమాత నూతన ఆలయ నిర్మాణాలకు ఉదార విరాళాలు



బిక్కవోలు నవంబర్ 24 (నిజం చెపుతాం న్యూస్) బిక్కవోలు మండలం బలభద్రపుర గ్రామంలో భక్తుల కోరిక మేరకు భక్తుల ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న నూతన శ్రీ శ్రీ శ్రీ వారాహి మాత ఆలయానికి గ్రామస్థులు విశేషంగా విరాళాలుఅందిస్తున్నారు.గ్రామ వాసులు కర్రి క్రాంతి కుమార్ రెడ్డి సన్నాఫ్ వీరభద్ర రెడ్డి ఆలయ నిర్మాణ నిమిత్తం రూ.1,00,116 ను భక్తిపూర్వకంగా అందజేశారు.అలాగే గ్రామానికి చెందిన సత్తి వీరరాఘవరెడ్డి కుమారుడు సత్యనారాయణ రెడ్డి గారు రూ. 10,116 ను,అనపర్తి వాస్తవ్యులు గొలుగూరి రామారెడ్డి సాయి సుధ దంపతుల కుమారుడు గొలుగూరి వెంకట సత్యనారాయణరెడ్డి శ్రీ వారాహి మాత ఆలయ నిర్మాణం కోరకు 9999/- రూపాయలుగొల్లల మామిడాడ వాస్తవ్యులు నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి రేవతిదంపతులు10116/- అక్షరాల పదివేల నూట పదహారు రూపాయలు శ్రీ వారాహి మాత ఆలయ నిర్మాణం కోసం సమర్పించారు."వారాహి మాతను పిలిచినా, పలికినా పాలించే దేవత"గా భావిస్తూ, ఈ పవిత్ర ఆలయ నిర్మాణంలో భాగస్వామ్యం కావడం తాము పొందిన మహాదైవికానందమని వారు పేర్కొన్నారు.విరాళదాత కుటుంబాలందరికీ శ్రీ వారాహి మాత కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ కోరుకుంది.

# డాక్టర్ అడ్డాల సత్యనారాయణకి రాష్ట్ర స్థాయి పురస్కారం




కాకినాడ, నవంబర్ 24 (నిజం ప్రతినిధి): విజయనగరం లో జరిగిన రాష్ట్ర స్థాయి దంత వైద్యుల సదస్సు లో కాకినాడ కి చెందిన దంత వైద్య నిపుణులు, కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ కి ఈ సంవత్సరంలో ఆయన నిర్వహించిన దంత వైద్య శిబిరాలకు, చేసిన సేవలకు గాను రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. ఈ సందర్భంగా డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "దంత సంరక్షణ పట్ల పిల్లల నుంచి పెద్దల వరకూ ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, నోటి ఆరోగ్యం బావుంటే మన శరీర ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. భవిష్యత్తు లో కూడా ఇలానే కాకినాడ మరియు పరిసర గ్రామాల ప్రజల కు దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తానని అన్నారు.ఈ సంవత్సరం పొడవునా చేసిన వివిధ కార్యక్రమాల్లోమాకు సహకరించిన మా సభ్యులు డా వి వి రావు,డా నాగేంద్ర,డా సిరాజ్ ,డాక్టర్ శ్రీ వల్లి, డాక్టర్ మధుమిత,డా రఘురామ్, ఐ ఎమ్ ఎ వైద్యులు డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి ,డా చిట్ల కిరణ్, డా నర్సింగ్,ఆడబాల ట్రస్ట్ సభ్యుల కు, ఆదిత్య కళాశాల నాయుడు మరియు తేజ కు ధన్యవాదాలు తెలిపారు. డా అడ్డాల కి రాష్ట్ర స్థాయిలో పురస్కారం లభించడం పట్ల కాకినాడ నగరానికి చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# పేద అర్చకునికి మంత్రి సుభాష్ ఆర్థిక సహాయం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో..నవంబర్ 24.. నిజం చెపుతాం న్యూస్.. నిరుపేద పురోహితునికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పది వేలు ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచారు. రామచంద్రపురం కు చెందిన నందిగామ సూర్యనారాయణమూర్తి స్థానిక శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. ఆ శివాలయానికి దర్శనం నిమిత్తం వెళ్లిన మంత్రి సుభాష్ కు ఆ నిరుపేద అర్చకులు సూర్యనారాయణమూర్తి ఆర్థిక పరిస్థితిని తెలుసుకుని తక్షణ సహాయంగా పదివేలు చెక్కును అందించారు. మంత్రి సుభాష్ ఔదార్యానికి అర్చక కుటుంబం కృతజ్ఞతలు తెలిపి, ఆశీర్వదించారు.

# సేంద్రియ ఎరువుల వాడలంపై రైతులు అవగాహన చేసుకోవాలి

**- రైతన్న...మీ కోసం" కార్యక్రమంలో యువనేత మనోజ్**



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)అనపర్తి :కాకినాడ నియోజకవర్గం,అనపర్తి మండలం,దుప్పలపూడి గ్రామంలో రైతన్నా మీ కోసం కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి తనయుడు యువనేత నల్లమిల్లి మనోజ్ పాల్గొన్నారు.కూటమి నాయకులు,రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులతో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను సభా ముఖంగా రైతులకు ఆయన వివరించారు.రైతులు అందరూ రసాయన ఎరువులు మాని సేంద్రీయ ఎరువులు వాడి పంటలు పండించి, ఆరోగ్యవంతమైన పంటలు పండించాలని అందరికీ ఆయన సూచించారు. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు రైతుల%శీ%దరూ పాటు పడాలని,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే అన్ని సౌకర్యాలను వినియోగించు కోవాలని యువనేత మనోజ్ వివరించారు.స్వయంగా రైతుల ఇంటికి వెళ్ళి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసే అన్ని పథకాలను వివరించి, కర పత్రాలను అందించి సేంద్రియ ఎరువులు వాడి,వాటిపై రైతులు అవగాహన కల్పించుకోవాలని, రైతులకు పంటల విషయంలో ఏ ఇబ్బంది కలిగినా స్థానిక మండల వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకొని రైతులు అధిక దిగుబడులు సాధించే దిశగా తగు చర్యలు చేపట్టాలని యువనేత మనోజ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అనపర్తి మండలం కూటమి నాయకులు,దుప్పలపూడి గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో రైతన్నా-మీ కోసం కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... నవంబర్, 24..నిజం చెపుతాం న్యూస్.. అన్నదాత సుఖీభవ పి.ఎం. కిసాన్ పథకంలో భాగంగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో రైతన్న సేవలో మీకోసం మన మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.సాగుభూమి కలిగి ఉన్న భూయజమాని రైతు కుటుంబాలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రూ 14 వేలు,పి.ఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ 6 వేలు వెరసి సంవత్సరానికి రూ.20 వేలుచొప్పున రైతుల ఖాతాలో ఆర్థిక సహాయం జమ చేసిన నేపధ్యంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,చింతపల్లి వీరభద్రరావు,పి.ఏ.సి.ఎస్. త్రిసభ్య కమిటీ సభ్యులు చోడిశెట్టి వీరభద్రరావు,పాండురంగా రావు తదితర కూటమి నాయకులు ఇంటింటా తిరిగి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సబ్బెల్ల ప్రసాద్ రెడ్డి, వి.ఆర్.ఓ. నరహరశెట్టి సత్తిబాబు, నీటిపారుదల సంఘ సభ్యులు బొల్లం సత్తిరాజు,గ్రామ వ్యవసాయ సహాయకారిణి గీతాశ్రీ, రెవిన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో వర్షాలు కురవనున్న నేపథ్యంలో వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా:ఏపీలో మరోసారి వర్షాలు కురవనున్న నేపథ్యంలో వాతావరణశాఖ ముందస్తు హెచ్చరిక జారిచేసింది.ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వ తారీకు వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వాహణ సంస్థ వెల్లడించింది. ఇటీవల మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయని,అనేక జిల్లాల్లో వర్ష బీభత్సం కొనసాగింది. ఆ పరిస్థితులను నుంచి ప్రజలు కోలుకుంటున్న తరుణంలో మరోసారి వర్షాలు ఏపీని ముంచెత్తనున్నాయని,ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇది పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ ఈనెల 24 (సోమవారం) నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఆ తరువాత 48 గంటల్లో పశ్చిమ - వాయవ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఈనెల 28 నుంచి డిసెంబర్ 1 వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చొరవతో పేదలకు ఆర్థిక సాయం**

**- మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాందిమియా**



గరిడేపల్లి నవంబర్ 24 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మూడు లక్షల రూపాయల చెక్కులను ఆర్థిక భరోసా కల్పించారని పేదలైన షేక్ మున్ని సైదులు, నాగరాజు, సత్యవతి, భాస్కరు, సత్య, విజయ వారు మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె చాంద్ మియా ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా-మీ కోసయి వ్యవసాయ నవశకానికి కూటమి పంచసూత్రాలు ప్రారంభం

**- తొస్సిపూడిలో రైతుపక్షపాత పాలనకు నల్లమిల్లి శ్రీకారం**

బిక్కవోలు నవంబర్ 24 (నిజం చెపుతాం న్యూస్) బిక్కవోలు మండలం తొస్సిపూడిలో "రైతన్నా%ొ% మీ కోసం" కార్యక్రమాన్ని అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు రైతన్న..మీ కోసం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించి అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఇంటింటికీ వెళ్లి రైతులతో ముఖాముఖీగా మాట్లాడి, కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు,అందుతున్న లాభాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ 17 నెలల్లో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తూ, రైతాంగాన్ని వ్యవసాయ నవశకంలోకి తీసుకువెళ్లడానికి ఈ రైతన్నా%ొ% మీ కోసం పంచసూత్రాలను ప్రవేశపెట్టాం. ఇవి కేవలం పథకాలు కాదు%ొ% రైతు జీవితాన్ని మార్చే ఉద్యమం అని పేర్కొన్నారు.పంచసూత్రాలు %-% రైతును రాజు చేసే మార్గసూచిక.

1) నీటి భద్రత

డ్రిప్, మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి కొరతకు శాశ్వత పరిష్కారం,'పొలం పిలుస్తోంది' కార్యక్రమం ద్వారా శాస్త్రీయ పద్ధతుల ప్రోత్సాహం.

2) డిమాండ్ ఆధారిత పంటలు

మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంటలపై అవగాహన.ప్రకృతి సేద్యంతో ఖర్చు తగ్గించి, లాభం పెంచే లక్ష్యం.

3) అగ్రిటెక్ వినియోగం

డ్రోన్లు, యాంత్రీకరణ, భూసార పరీక్షలు

రైతు శ్రమ తగ్గి, ఆదాయం రెట్టింపు.

4) ఫుడ్ ప్రాసెసింగ్

విలువ ఆధారిత ఉత్పత్తులతో రైతుకు స్థిరమైన ఆదాయం.మామిడి%-%పల్ప్, మిర్చి%-%పొడి, పత్తి%-%దారంగా పరివర్తన ద్వారా లాభం.

5) ప్రభుత్వ మద్దతు

శిక్షణ, ఆర్థిక భరోసా, రైతుసేవా కేంద్రాల బలోపేతం.రైతుకు భరోసా నుండి సాధికారత దిశగా,అన్నదాత సుఖీభవ ం పీఎం కిసాన్" ద్వారా రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ.సబ్సిడీ ద్వారా రూ. 2,500 విలువైన యూరియా కేవలం రూ. 267 కు అందుబాటులో.డిసెంబర్ 3న మండలవ్యాప్త ప్రత్యేక రైతు వర్క్షాపులు.ప్రకృతి వ్యవసాయం ఫలితాలుగా ఇటీవల పందలపాకలో కేవలం రూ. 500 ఖర్చుతో 35 బస్తాల దిగుబడి వచ్చిన ఉదాహరణను నల్లమిల్లి ప్రస్తావించారు.తుఫాను నష్టంపై చొరవ,మొన్న వచ్చిన మోఘా తుఫాను వల్ల రైతులు ఇబ్బంది పడకుండా, నష్టాన్ని రైతు పక్షపాతంగా అంచనా వేసి నివేదికలు పంపారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఏకీగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి నిధులు హెచ్ యన్ ఎస్ బ్రదర్స్

**- గుగులోతు సందీప్ నాయక్**



గరిడేపల్లి నవంబర్ 24 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండా గ్రామపంచాయతీ సర్పంచిగా ఎటువంటి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ఏకీగ్రీవం చేస్తే గ్రామానికి అభివృద్ధి పనులకు 20 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తానని హెచ్ యన్ ఎస్ బ్రదర్స్ సభ్యులు గుగులోతు సందీప్ నాయక్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం రోజు ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తికి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఏకీగ్రీవంగా చేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు. గ్రామంలో 450.మహిళా ఓటర్లు 450 పురుషుల ఓటర్లు ఉన్నారని గ్రామ అభివృద్ధికి మనమందరం ఏకతాటిపై నిలబడి సహకరించాలని గ్రామంలో నిలిచిపోయిన అభయాంజనేయ స్వామి దేవాలయం గ్రామస్తులకు ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్ గ్రామస్తులకు ప్రత్యేకమైన ఆటస్థలం అంగన్వాడి భవనం సేవాలాల్ విగ్రహం అంబేద్కర్ విగ్రహం కొన్ని కొన్ని సేవా కార్యక్రమాలు చేసి గ్రామాన్ని మండలంలోని అభివృద్ధి పథంలో నిలిపివేస్తానని వారు కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామములో ఉన్న గ్రామ ప్రజలు గ్రామ ఓటర్లు యువకులు ఉత్సాహవంతులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

# నారాయణ పాఠశాల విద్యార్థికి మార్షల్ ఆర్ట్స్ లో బంగారు పతకం



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 24 ( నిజం చెపుతాం) ఓపెన్ నేషనల్ అల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ 2025 లో కోతుర్ లో జరిగిన నంటువంటి టోర్నమెంట్ లో నారాయణపేట శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థి యువరాజ్ కట విభాగం లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. విద్యార్థికి బంగారు పతకం వచ్చినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, భరత్ కుమార్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# ఫ్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకోండి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మంజుల



నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 24 ( నిజం చెపుతాం) తేదీ 24 11 2025 సోమవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మంజుల ఫ్రీ మెట్రిస్ స్కాలర్షిప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలి వాటికి సంబంధించిన డాక్యుమెంట్ వివరాలు తెలియజేశారు అర్హత కలిగిన ప్రతి విద్యార్థి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని చివరి తేదీ 10- 12- 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మధుసూదన్ భాను ప్రకాష్ నిర్మల పాల్గొన్నారు

# విద్యార్థులు శాస్త్రీయ విద్యకై కొట్లాడాలి




నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 24 ( నిజం చెపుతాం) నేడు అశేష ప్రజానికం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరానికి దారి చూపే శాస్త్రీయ విద్య సాధనకై విద్యార్థులు మరింతగా పోరాడాలని సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్థానిక భగత్ సింగ్ భవన్ లో రెండవ రోజు జరిగిన నారాయణ పేట్ జిల్లా పి డి ఎస్ యూ మూడవ మహాసభలను ఆయన ప్రారంభించారు. సభ ప్రారంభం సూచికగా పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షులు సాయి కుమార్ జండా ఆవిష్కరణ చేయగా జిల్లా కార్యదర్శి బి. అజయ్ అమర వీరులకు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎం. కృష్ణ మాట్లాడుతూ నేటి ఆశాస్త్రీయ విద్యావిధానం ప్రజలు ఎదురుకుంటున్న అనేక సమస్యలకు పరిస్కారం చూపలేకపోతున్నది. ప్రజల్లో మూఢవిశ్వాసాలు పెంచిపోసిస్తున్నది. రైతులకు జరిగిన అన్యాయాలను, స్త్రీ పురుష అసమానతలను, స్త్రీలపై హింసను కండించలేకపోతున్నది. ఇలాంటి రుగ్మతలను కండించాలని ఎక్కడ కూడా మనకు బోదించే టీచర్స్ కూడా చెప్పరు. దింతోపాటు నేటి విద్యా వ్యక్తులను స్వతంత్రాంగ ఆలోచించనీయకుండా కేవలం పెట్టుబడి దారులకు గుమస్తాలుగా చెప్పింది వినడానికి, తల ఊపడానికి పనికి వస్తున్నది తప్ప వారు కార్మికులను చేసే దోపిడీని ప్రశ్నించనియడం లేదు. ఇలాంటి విద్యా సమాజాన్ని పురోభివృది చెందనీయదు. పాతకాలం భావాలను కొనసాగిస్తున్నది అన్నారు. కావున ఇలాంటి ఆశాస్త్రియవిద్యను వ్యతిరేకించాలని నూతన శాస్త్రీయ విద్యా, శ్రమను గౌరవించే విద్యా కావాలని ప్రతి విద్యార్థి పోరాడాలని పిలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ నాగేష్ మాట్లాడుతూ నేడు విద్యారంగం లో రోజు రోజుకు సమస్యలు పెరిగిపోతున్నాయి. పాలకులు వాటిని పరిష్కరించడం లో దృష్టి పెట్టడం లేదన్నార..

# నేడు ఆర్డీవో కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి



హుజూర్ నగర్ నవంబర్ 24 నిజం చెపుతాం న్యూస్ బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సర్పంచ్ స్థానం కూడా బీసీకి కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఈనెల 25వ తేదీన హుజూర్నగర్ ఆర్డిఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు సోమవారం నాడు ఆయన హుజూర్నగర్ బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం లో బీసీ ముఖ్య నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ మండలాన్ని యూనిట్గా తీసుకొని బీసీలకు 22% రిజర్వేషన్ కల్పించాల్సి ఉండగా 50% రిజర్వేషన్ మించకూడదు అన్న సాకుతో అన్ని గ్రామాలలో ఎస్సీలకు మరియు ఎస్సీలకు రిజర్వేషన్లు 50% వరకు నింపి మిగతా 50 శాతాన్ని జనరల్ చేయటం వల్ల బీసీలకు తీరని అన్యాయం జరిగిందని దీని వల్ల బీసీలు మరో 10 సంవత్సరాలు ఆ మండలంలో సర్పంచ్ అయ్యే అవకాశం లేకుండా చేసిన ఆర్డిఓపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఒకపక్క బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమకారులు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తుంటే పాలకవీడు మండలంలో ఒక్క బీసీకి కూడా సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించకపోవడం ఆర్డిఓ చేసిన కుట్రగా భావిస్తున్నామని ఇందుకు జిల్లా కలెక్టర్ కూడా నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య రావుల సత్యం రామిశెట్టి కోటయ్య శీలం రాంబాబు పాల్గొన్నారు

# టి పి యు ఎస్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఏకగ్రీవ ఎన్నిక



పెన్ పహాడ్ నవంబర్ 24 నిజం చెపుతాం న్యూస్:టి పి యు ఎస్ ఉపాధ్యాయ సంఘం మండల కేంద్రంలో జరిగిన సర్వసభ్య సమావేశం సోమవారం జరిగినది సమావేశంలో నేరెళ్ల దేవరాజు టి పి యు ఏస్ జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి కనీసం ఒక ఉపాధ్యాయుడు మరియు ప్రాథమికోన్నత పాఠశాల లో బోధించే భాషలో ప్రతి సబ్జెక్టు కు కనీసం ఒక ఉపాధ్యాయుడు అదేవిధంగా ఉన్నత విద్యలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తికి అనుసరించి ప్రతి సబ్జెక్టు కు ఉపాధ్యాయుడు ఉండాలి .యుజిసి మరియు యన్.యి .పి నిబంధనలు అమలు చేయాలన్నారు. ఎం పీ యు పి ఎస్ ధర్మాపురం పాఠశాలలో పనిచేస్తున్న నాగిరెడ్డి జితేందర్ రెడ్డి నీ మండల అధ్యక్షులుగా, జెడ్పిహెచ్ఎస్ పెన్ పహాడ్ పాఠశాలలో పనిచేస్తున్న ధణేశ్వరరావును మండల ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనీ లింగంపల్లి హరిప్రసాద్ ఎన్నికల పరిశీలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రామినేని శ్రీనివాస్ , సారగండ్ల సురేష్,కళావతి, జగన్నాథచారి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అహర్నిశలు కృషి

**- కోదాడలో రూ. 5 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన-**



కోదాడ, నవంబర్ 24 ( నిజం చెపుతాం)ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సాలార్జంగ్ పేట ఈద్గా అభివృద్ధి, లక్ష్మీపురంలో షాదీ ఖానా నిర్మాణం కొరకు 5 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తోందని, ఇప్పటికే పట్టణంలో సుమారు పది కోట్ల రూపాయల విలువైన భూమిని కేటాయించి, ముస్లింలందరికీ ఉపయోగపడేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గతంలో పాలించిన ప్రభుత్వాలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాయని, వారి సంక్షేమాన్ని ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పడం కాకుండా, చేతల్లో అభివృద్ధి చూపిస్తుందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ముస్లిం మైనార్టీ నాయకులు గజమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, షేక్ జబ్బర్, స్థానిక మాజీ కౌన్సిలర్ మదర్, మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ అహ్మద్ మౌలానా, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు, కేఎల్ఎన్ ప్రసాద్, మునావర్, ఫయాజ్, షఫీ, షాబుద్దీన్, బాగ్దాద్,భాజాన్, శమీ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తాసిల్దార్ వాజిద్, సత్యనారాయణ, సైదిబాబు, అలీ భాయ్, నజీర్, బాబా, రహీం ఖలీల్ తదితర ముస్లిం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలను.దనవంతులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం



చర్ల నవంబర్ 24 (నిజం చెపుతాం) మహిళలను ధనవంతులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు రైతు వేదికలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు తక్కువ ఆయన మాట్లాడారు మహిళలకు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పాత వడ్డీ బకాయిలను. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఏర్పా శ్రీనివాసరావు సొసైటీ చైర్మన్ పరుచూరి రవికుమార్. సత్యనారాయణపురం సొసైటీ అధ్యక్షులు మందపాటి అచ్యుత శ్రీనివాసరాజు .రాష్ట్ర కమిటీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్. చీమలమర్రి మురళీకృష్ణ. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో జరిగే యూనిటీ మార్చ్ (పాదయాత్ర) కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- నల్లగట్టు ప్రవీణ్ కుమార్**

**- బీజేపీ మండల కన్వీనర్ ఇందూరి మహేష్**



తిరుమలాయపాలెం నవంబర్ 24 నిజం చెపుతాం న్యూస్,,సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా పటేల్ ఏ150 పేరుతో మన ఖమ్మం పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరికోటేశ్వరరావు ఆధ్వర్యంలో నవంబర్ 25 న ఉదయం:9:00 గం: ల నుంచి సర్దార్ పటేల్ స్టేడియం నుంచి పెవిలియన్ గ్రౌండ్ వరకు సర్దార్ పటేల్ యూనిటీ మార్చ్ (పాదయాత్ర ) కార్యక్రమంపెద్దఎత్తున జరుగును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్మయాంక్ భాయ్ నాయక్ ఎంపీ (రాజ్యసభ) గుజరాత్ రాష్ట్రం ఓ బి సి మోర్చా అధ్యక్షులుఅతిథులు పొంగులేటి సుధాకర్ రెడ్డి జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ దేవకీ వాసుదేవరావు రాష్ట్ర కోశాధికారి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఐఏఎస్ జిల్లా ఉన్నతాధికారులు పాల్గొనుచున్నారు తిరుమలాయపాలెం మండలం లోని రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు, పోలింగ్ బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు , ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లగట్టు ప్రవీణ్ కుమార్ బిజెపి మండల కమిటీ కన్వీనర్ ఇందూరి మహేష్ తెలిపారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సంబరాలు చేసుకుంటున్న మహిళలు



పాలేరు, నాచేపల్లి. నవంబర్ 24 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సోమవారం నాచేపల్లి గ్రామపంచాయతీ దగ్గర తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మహిళలు చీరలు తీసుకొని చాలా సంతోషంగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంత మంచి చీరలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది, అని మహిళలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముంద్ర నాగాప్రసాద్, మాజీ ఎంపిటిసి రామకృష్ణ, గారపాటి లక్ష్మి నారాయణ,బుజింగరావు,కోదండరమరావు, మందడి చిన్నోడు, మందడి వెంకటేశ్వర్లు,వెంకటరమణ,తిరపమ్మ, చిలకల లింగయ్య నాచేపల్లి కాంగ్రెస్ పార్టీనాయకులు,శ్రేయోభిలాషులు,గ్రామ పెద్దలు పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు మహిళలు గ్రామ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలుకి ఎంపికైన ప్రణతి




భద్రాచలం నవంబర్ 24(నిజం చెపుతాం న్యూస్) భద్రాది కొత్తగూడెం జిల్లా:జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రణతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని లో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయి కి ఎంపికైంది. మండలస్థాయిలో ఎస్ జీఎఫ్ అండర్-14 బాలికల వాలీబాల్ పోటీలు ఆగస్టులో భద్రాచలంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ఎంపికైన ప్రణతి ఇదే నెల చివరిలో భద్రాచలంలో జరిగిన జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. ఈ ఏడాది సెప్టెంబరు నెలలో కొత్తగూడెంలో జరిగిన జిల్లాస్థాయి వాలీ బాల్ పోటీల్లో ఎంపికై సత్తా చాటింది. రాష్ట్ర స్థాయి లో ఎంపికైన ప్రణిత ని మండల విద్య శాఖధికారి టీ. రమ, పి. డి. సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.


# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు.



పాలేరు, రాయిగూడెం. నవంబర్ 24 ( నిజం చెపుతాం న్యూస్) 24-11-2025న ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కానుకగా ఇస్తున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు పాల్గొని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాతంగి తులసయ్య,లక్క సాంబశివరాణి, కాంగ్రెస్ నాయకులు బోయిన గురవయ్య, లక్క రాముడు, బోయన నరసింహారావు, బోయిన ప్రసాద్, పతానపు నాగయ్య, దేగల రోశయ్య, తీగ వెంకటేశ్వర్లు, గ్రామ సెక్రెటరీ డోక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే ఐటిడిఎ పి ఓ రాహుల్

భద్రాచలం నవంబర్ 24(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్లో మరియు ఎంపీడీవో ఆఫీస్ వెనుక పల్లె ప్రకృతి వనంలో ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పీవో రాహుల్,మాట్లాడుతూ ప్రజలు ఆహ్లాదకర వాతావరణంలో వ్యాయామం చేసుకోవడం ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆరోగ్యంన్నీ కాపాడుకోవడంలో కూడా ఎంతగానో ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఐటిడిఎ పిఓ రాహుల్,చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది.ప్రజలకు ఎంతగానో ఉపయోగమైన ఓపెన్ జీమ్ ను ప్రారంభించినందుకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని, ఐటిడిఎ పి ఓ రాహుల్ ని పట్టణ ప్రముఖులు శాలువాతో సన్మానించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలకు అవసరమైన నిధులను కేటాయించి భద్రాచలాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని పలువురు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, పట్టణ ప్రముఖులు, మండల నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీల సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ క్వార్టర్స్ నందు పోలీసు వాహనాలను తనిఖీ

**- పోలీస్ వాహనాల డ్రైవర్లు తమ వాహనాలను ఎల్లప్పుడూ మంచి కండీషన్లో ఉంచుకోవాలి**

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 24 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్లు మరియు ఇతర అధికారుల వాహనాలను తనిఖీ చేశారు.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ వాహనాల రవాణాధికారి ఆర్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పోలీస్ వాహనాలను ఎస్పీ తనిఖీ చేశారు.దీనిలో భాగంగా జిల్లాలోని పోలీస్ డ్రైవర్స్ సమస్యలు,డ్యూటీలో భాగంగా వారి పనితీరును గురించి ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని పోలీసు వాహనాలను మంచి కండీషన్లో ఉంచుకోవాలని డ్రైవర్లకు ఎస్పీ సూచించారు.ప్రతి వెహికల్ కండిషన్ను ఎస్పీ రోహిత్ రాజ్ ప్రత్యేకంగా పరిశీలించారు.





పోలీస్ శాఖలో డ్రైవర్లుగా పనిచేసే వారు ఖచ్చితంగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండడంలో పోలీసు వాహనాల డ్రైవర్ల పాత్ర చాలా కీలకమని అన్నారు.ప్రతీ డ్రైవర్ కు తమ వాహన పనితీరు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.డ్రైవర్లు తమ విధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.వాహన తనిఖీల సమయాల్లో తగు జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు.అత్యవసర సమయాల్లో విధులు నిర్వర్తించేటప్పుడు ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని తెలిపారు.విధుల పరంగా ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐ ఎంటిఓ సుధాకర్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 24 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. పినపాక నియోజకవర్గంలో రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, న్యాయధర, సక్రమ సౌకర్యాలు, సమయానికి మద్దతు అందించేందుకు ఈ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల ధాన్యం ఒక్క గింజ కూడా వ్యాపారుల చేతిలో నష్టపోకుండా నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. తూకాలు, చెల్లింపులు పూర్తిగా పారదర్శకంగా జరిగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రైతులు లైన్లలో ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వేగవంతమైన కొనుగోలు చర్యలు చేపడతామని అన్నారు.మద్దతు ధర (ఎం ఎస్ పి) చెల్లింపులు త్వరితగతిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమయ్యేలా అధికారులను ఆదేశించారు. ఏ. గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ. 2389 కామన్ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ. 2369 సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ వ్యవసాయ రంగాన్ని పినపాకలో మరింత బలోపేతం చేసేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్టు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారమే తమ సేవలో ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఆవిష్కరణతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గాయని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ తాతారావు, ఎమ్మార్వో ప్రసాద్, ఎంపీడీవో జమలా రెడ్డి, డి సి ఎం ఎస్ అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్ స్వరూప, డిసిఎంఎస్ ఏరియా బిజినెస్ మేనేజర్ రవి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పి ఎ సిఎస్ డైరెక్టర్ బత్తుల రామకొండ రెడ్డి, ఏ ఈ ఓ నాగ వైష్ణవి, లీగల్ సెల్ అడ్వైజర్ భజన సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరం

**- డాక్టర్ సోహెల్. మానసిక నరముల వైద్య నిపుణులు.**

పాలేరు, ముదిగొండ. నవంబర్ 24 ( నిజం చెపుతాం న్యూస్ )సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి ఆదేశాను సారం గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముదిగొండ యందు విద్యార్థులు కలిసి మత్తు పదార్థాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నశా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా డాక్టర్ సోహెల్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం సమాజాన్ని లోపల నుంచి దెబ్బతీసే ప్రమాదకరపు వ్యసనమని పేర్కొన్నారు. ముఖ్యంగా 15 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఎక్కువగా ఈ వ్యసనానికి గురవుతుండటం అత్యంత ఆందోళనకరమని అన్నారు. మత్తు పదార్థాల ప్రభావం వల్ల చదువులో వెనుక బాటు, కుటుంబ కలహాలు, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిత్వ మార్పులు, ఉద్యోగావకాశాలు కోల్పోవడం వంటి నష్టాలు ఏర్పడి యువత జీవితాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నా యని పేర్కొన్నారు. సమాజంలో కూడా అనేక దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయని వివరించారు. నేరాల పెరుగుదల, హింసాత్మక ప్రవర్తన, ఆర్థిక నష్టం, కుటుంబ సంబంధాల దూరం కావడం, గ్రామ స్థాయి లోపల శాంతి-భద్రతలు భంగం చెందడం వంటి సమస్యలు మత్తు పదార్థాల దుర్వినియోగం వల్లే ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్థాల వ్యసనం నుండి బయటపడటం ఎందుకు కష్టమో కూడా వివరించారు. శరీరం అలవాటు పడటం విడిచే సమయంలో వచ్చే తీవ్రమైన శారీరక-మానసిక లక్షణాలు, ఒత్తిడి, నిరాశ ఒంటరి తనం,అలాగే చెడు స్నేహితుల ప్రభావం వంటి కారణాలు వ్యక్తిని తిరిగి అదే వ్యసనంలోకి నెడుతున్నాయని చెప్పారు. డ్రగ్ దుర్విని యోగాన్ని నివారించడానికికుటుంబ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది, సమాజం మొత్తం కలిసి పనిచేయాలి. గ్రామ స్థాయి నుండి ఉండాలని అవగాహన కార్యక్రమాలు, మార్గదర్శక సమావేశాలు,యువతకు సరైన దిశానిర్దేశం ఇవ్వడం అత్యంత అవసరమని తెలిపారు. డాక్టర్ అంకం అరుణాదేవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వ హించబడింది.ఈ కార్యక్రమములో కాలేజి ప్రిన్సిపాల్ గురవయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు, స్టూడెంట్ కౌన్సిలర్ రాముసి యచ్ ఓ మధుసూదణరావు, సూపర్ వైజర్ లత, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు మరియు కాలేజీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# ఉద్యోగుల జీతాల కోసం బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట్‌పై ఆధారపడ్డ యాజమాన్యం

ఒకప్పుడు నల్ల బంగారంతో లాభాల బాటలో పయనించిన సింగరేణి సంస్థ, నేడు తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. సంస్థలో పనిచేస్తున్న 40,716 మంది ఉద్యోగులకు నెలనెలా జీతాలు చెల్లించడానికి బ్యాంకు నుంచి ఓవర్ డ్రాఫ్ట్ (ఓడీ) పద్ధతిలో అప్పులు చేయాల్సిన దుస్థితి కూడా ఏర్పడింది. తెలంగాణ విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. తెలంగాణ జెన్‌కో, డిస్కంలు సింగరేణి నుంచి కొనుగోలు చేస్తున్న బొగ్గు, విద్యుత్‌కు సంబంధించి సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. దీంతో బకాయిల మొత్తం ఏకంగా రూ.29 వేల కోట్లకు చేరింది. ఇందులో జెన్‌కో నుంచి రూ.17 వేల కోట్లు, డిస్కంల నుంచి రూ.12 వేల కోట్లు రావాల్సి ఉంది. ఈ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ సింగరేణి యాజమాన్యం తాజాగా ఆ సంస్థలకు లేఖలు రాసింది.

# చిలుకూరు కాలవోడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం




కోదాడ, చిలుకూరు. నవంబర్ 24 ( నిజం చెపుతాం న్యూస్ )మార్గశిర మాసం, సోమవారం 24-11-2025 నాడు ఉదయం మన కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో నూతన కమిటీ ఛైర్మన్, కమిటీ సభ్యులు గా దేవాదాయ శాఖ, వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు చేత ఆలయం సన్నిధిలో దేవుని సాక్షిగా ప్రమాణం స్వీకారం చేయించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ వారి ఉత్తర్వులు మేరకు నల్లగొండ జిల్లా అసిస్టెంట్ కమిషనర్, సూచనలు మేరకు. నల్లగొండ జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీ సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో, ఈ వో మృత్యుంజయ శాస్త్రీ పర్యవేక్షణలో, ఒక సంవత్సరం పాటు ఆలయం నూతన కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ గా కొడారు వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ గా శ్రీ మాదారపు లక్ష్మయ్య, సభ్యులు గా శ్రీ బొబ్బా సమ్మిరెడ్డి, శ్రీమతి చేపూరి సుశీల, శ్రీ గోగుల వీరభద్రం, మరియు ట్రస్ట్ బోర్డు లో ఆలయం ఎక్స్ అఫీషియల్ సభ్యులు గా ఆలయం అర్చకులు శ్రీ చింతపట్నం రజనీ కాంత్ ఆచార్య, వారిని నియమించి వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు, సోందుమియా, ఆలయం కమిటీ సభ్యులు కొడారు చలమయ్య శ్రీను, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, మాదారపు వెంకటేశ్వర్లు, రోజా భవానీ, లక్ష్మీ, మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వరి అవశేషాల దహనం భూమికి, ఆరోగ్యానికి ప్రమాదం








**- రైతులు వెంటనే మానుకోవాలి,**

**- వ్యవసాయ అధికారి లక్ష్మణరావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ నవంబర్ 24 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం వ్యవసాయ అధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలే అవశేషాలను తగలబెట్టడం రైతులకు తక్షణ సౌలభ్యం కలిగించినప్పటికీ, దీర్ఘకాలికంగా భూమి ఆరోగ్యానికి, పర్యావరణానికి, ప్రజల శ్వాసకోశ ఆరోగ్యానికి భారీ ముప్పు తెస్తోందని వ్యవసాయ అధికారి లక్ష్మణరావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వరి అవశేషాల దహనం వల్ల కలిగే ఐదు కీలక నష్టాలపై ఆయన రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించారు.

**1. నేల పోషకాల నష్టం**

అవశేషాలను కాల్చినప్పుడు నైట్రోజన్, ఫాస్ఫరస్, పొటాషియం వంటి కీలక పోషకాలు పొగ రూపంలో ఆవిరైపోతాయని లక్ష్మణరావు తెలిపారు. దీంతో భూమి సారవంతం తగ్గి, రైతులు అదనంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి వస్తుందని పేర్కొన్నారు.

**2. వాయు కాలుష్యం పెరుగుదల**

అవశేషాల దహనం వల్ల దట్టమైన పొగ, విషపూరిత వాయువులు వాతావరణాన్ని తీవ్రమైన స్థాయిలో కలుషితం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ కాలుష్యం గ్రామాల నుంచి పట్టణాల దాకా వ్యాపించి, ఊపిరితిత్తుల వ్యాధులు, ఆస్తమా, శ్వాస సంబంధిత సమస్యలను పెంచుతోందని హెచ్చరించారు.

**3. జీవవైవిధ్యానికి నష్టం**

భూమిని సారవంతంగా ఉంచే సూక్ష్మ జీవులు, వానపాములు మంటల వేడి వల్ల నశించి, నేల సహజ సమతుల్యం పూర్తిగా దెబ్బతింటోందని లక్ష్మణరావు తెలిపారు. దీనివల్ల భూమి దీర్ఘకాలిక ఉత్పాదకత తగ్గిపోతుందని చెప్పారు.

**4. నీటి నిల్వ సామర్థ్యం తగ్గుదల**

వరి అవశేషాలు నేలపై రక్షణ కవచంలా పనిచేస్తాయని, అవి తగలబెట్టినప్పుడు నేల గట్టిపడి నీటిని నిల్వ చేసుకునే శక్తి కోల్పోతుందని ఆయన వివరించారు. పైగా, భవిష్యత్ పంటలకు ఎక్కువ నీటి అవసరం ఏర్పడుతుందని తెలిపారు.

**5. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం**

అవశేషాల దహనం వాతావరణ ఉష్ణోగ్రతలను పెంచి, వాతావరణ మార్పులకు కారణమవుతుందని కూడా లక్ష్మణరావు పేర్కొన్నారు.

రైతులు భూమి ఆరోగ్యాన్ని కాపాడేందుకు, పర్యావరణాన్ని రక్షించేందుకు వరి అవశేషాలను దహనం చేసే పద్ధతిని పూర్తిగా మానుకోవాలని వ్యవసాయ అధికారి లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు. అవశేషాలను పొలంలో కలుపడం, కాంపోస్టు తయారీ, మెషినరీ సహాయంతో శాశ్వత పరిష్కారాలను అనుసరించాలని ఆయన సూచించారు.